ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 255, పేజీలు - 09

శనివారం, డిసెంబర్ 23, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

బలహీనంగా టీ కాంగ్రెస్ సోషల్ మీడియా

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో దాదాపుగా పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాను ఎదుర్కొనేందుకు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తంటాలు పడుతుంది. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఈ లోపాన్ని అసెంబ్లీ సమావేశాలు బయటపెట్టాయి. తమ పార్టీకి చెందిన లీడర్ ఓ స్టేట్‌మెంట్ ఇస్తే అది నిజమని నమ్మించేందుకు సోషల్ మీడియా చకచకా కొన్ని డాక్యుమెంట్లు చూపిస్తూ పోస్టులు పెట్టేస్తే వైరల్ చేస్తూ వచ్చింది బీఆర్ఎస్. అదే సమయంలో ప్రభుత్వం చెప్పే అంశాలు, నిజాలు, డాక్యుమెంట్లు ప్రజల్లోకి వెళ్లలేదు. దీనికి కారణం కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీనంగా ఉండటమే.

- బలంగా మార్చిన కేటీఆర్..

సోషల్ మీడియాలో కాంగ్రెస్ చాలాకాలంగా బలహీనంగానే ఉంది. జాతీయ స్థాయిలోనూ ఇదే పరిస్థితి. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సోషల్ మీడియాలో తమ అభివృద్ధిని చూపుతుంటే కాంగ్రెస్ మాత్రం ఆ స్థాయిలో వైఫల్యాలను ఎత్తి చూపడం లేదు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అదే పరిస్థితి. బీఆర్ఎస్ ఓడిపోయినా సోషల్ మీడియాలో బలంగా ఉంది. కాంగ్రెస్ మాత్రం బలహీనంగా ఉంది. బీజేపీకి దీటుగా బీఆర్ఎస్ సోషల్ మీడియాను బలోపేతం చేశారు ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో బాగా తెలుసు. అందుకే ఆయన మొదటి నుంచి బీఆర్ఎస్ సోషల్ మీడియాను ఊహించని విధంగా బలపరుస్తూ వచ్చారు. దానిపై చాలా పెట్టుబడి పెట్టారు. దేశ విదేశాల్లో సోషల్ మీడియా సైన్యన్ని సిద్ధం చేసుకున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓ అంశాన్ని ట్రెండ్ చేయాలనుకుంటే ఇట్టే చేస్తుంది. కేటీఆర్ ఐటీ మినిస్టర్ ఎపిసోడ్ దీనికి ఉదహరణ. అనుకుంటే తాము అనుకున్న టాపిక్ ను ఓ గంట అయినా ట్రెండింగ్ లో ఉంచగలరు.

- విపక్షంలోనూ సహాయకారిగా..

అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థకృతంగా తమ సోషల్ మీడియా సైన్యాన్ని బలపర్చుకోవడం వల్ల ఇప్పుడు విపక్షంలోకి పోయినా పెద్దగా నష్టం జరగడం లేదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందు తేలిపోతున్న కాంగ్రెస్ ఇప్పుడు పొలిటికల్ జనరేషన్ వేరుగా ఉంది. నేరుగా అసెంబ్లీ సమావేశాలు లైవ్ చూసి తమకు తాము ఏది మంచో చెడో నిర్ణయించుకునే స్థితిలో మిలేనియల్స్ లేరు. పైగా వారికి చూసేంత తీరిక లేదు. నిజమో అబద్ధమో సోషల్ మీడియాలో వచ్చేదే నమ్ముతున్నారు. అందుకే రాజకీయ పార్టీలు సోషల్ మీడియా సైన్యాలను పెంచుకుంటూ పోతున్నాయి. కానీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సోషల్ మీడియా వ్యవస్థ కనిపించడం లేదు. ఇదే అధికార పార్టీకి పెద్ద మైనస్‌గా మారింది.

- ఎన్నికల్లో టీడీపీ సోషల్ మీడియా సపోర్టు..

ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌పై కోపంతో కొంత మంది టీడీపీ సానుభూతిపరులు పని చేశారు. బీఆర్ఎస్‌తో వాదనలు పెట్టుకున్నారు. కానీ కాంగ్రెస్ వైపు నుంచి సరైన సోషల్ మీడియా పోరాటమే కనిపించలేదు. ఆ లోపం అధికారంలోకి వచ్చిన తరవాత ఇంకా కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వాయిసే ఎక్కువగా వైరల్ అవుతోంది. కానీ కాంగ్రెస్ నేతలు చెబుతున్న విషయాలు మాత్రం వైరల్ కావడం లేదు.

- బలోపేతం చేస్తేనే..

సోషల్ మీడియాను బలోపేతం చేసుకోవడం కాంగ్రెస్‌కు ముఖ్యం సోషల్ మీడియాలో ప్రచారాలకు నియంత్రణ లేదు. ఎక్కువ ఎవరు ఏది నమ్మితే అదే నిజం. అందుకే నిజాన్ని కూడా నమ్మించడానికి చాలా ప్రయత్నాలు చేయాలి. ప్రజలే తెలుసుకుంటారు అని నింపాదిగా

6లో ▶

లోక్‌సభలో భద్రతా వైఫల్యంపై రాహుల్ గాంధీ విమర్శలు

- బీజేపీ ఎంపీలు పారిపోయారంటూ సెటైర్లు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో రోజు రోజుకూ నిరుద్యోగం పెరిగిపోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. ఇటీవల పార్లమెంటులో జరిగిన భద్రతా వైఫల్యం దేశంలో మరో కొత్త ప్రశ్నను లేవనెత్తిందని పేర్కొన్నారు. నిరసన కారులు పార్లమెంటులోకి ప్రవేశించి స్మోక్ దాడి చేయడం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం వెనుక కారణం ఏంటని ప్రశ్నించుకుంటే దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగితే కారణం అని సమాధానం వచ్చిందని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ క్రమంలోనే దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువత సోషల్ మీడియా వైపు చూస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు లేక గంటల

6లో ▶

బీ అలెర్ట్



- 27కు చేరిన కరోనా కేసులు
- హైదరాబాద్‌లో మరో 8 మందికి పాజిటివ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కరోనా కొత్త వేరియంట్ చాప కింద నీరులా వ్యాపిస్తోంది. నిన్నటివరకు పాజిటివ్ కేసుల సంఖ్య 20గా ఉండగా శుక్రవారం కొత్తగా మరో తొమ్మిది కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 27కు చేరినట్టయింది.

6లో ▶

ఏపీ పాలిటిక్స్‌లో మరో మలుపు

- కొత్త పార్టీని ప్రకటించిన మాజీ జేడీ లక్ష్మీనారాయణ

అమరావతి (ప్రశ్న న్యూస్) ఇప్పటికే ప్రధాన పార్టీలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేనతో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఉండగా ఇప్పుడు లక్ష్మీనారాయణ కొత్త

6లో ▶

శ్వేతపత్రం వర్సెస్ స్వేదపత్రం

- తగ్గనంటున్న కేటీఆర్
- చెమటోడ్చి నిర్మించిన తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించం
- నేడే స్వేదపత్రంపై కేటీఆర్ ప్రెసెంటేషన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన విషయం తెలిసిందే. రోజు వారి ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవలసిన పరిస్థితిలో రాష్ట్రం ఉందని, బీఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాలలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు. ఆర్థిక అరాచకత్వాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్న భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర అప్పులు 6 లక్షల 71 వేల 757 కోట్లని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయానికి అప్పులు 72,658 కోట్లుగా ఉంటే, సంవత్సరానికి 24.5 శాతం చొప్పున అప్పులు పెరిగినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నట్టు ఆయన వెల్లడించారు. అయితే తెలంగాణ రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా

6లో ▶

కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాప్తిపై జగన్ సమీక్ష

- కోవిడ్ సన్నద్ధతపై అధికారులతో సమీక్ష
- ముందస్తు చర్యల చేపట్టాలని జగన్ సూచన
- గ్రామ, వార్డు సచివాలయాల్లో ర్యాపిడ్ కిట్‌లు50

అమరావతి (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా కరోనా న్యూ వేరియంట్ జేఎన్ 1 వ్యాపిస్తోన్న నేపథ్యంలో ముందస్తు చర్యలపై దృష్టి సారించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జేఎన్ 1 వేరియంట్ పై ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారని వెల్లడించారు. ఈ వేరియంట్ వేగంగా వ్యాపిస్తుందని, లక్షణాలు ఉన్న వారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని సీఎంకు తెలిపారు. 'పాజిటివ్ వచ్చిన శాంపిల్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్ లో పరిశీలిస్తున్నాం. కొత్త వేరియంట్లను గుర్తించేందుకు ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్స్ అందుబాటులో ఉంచుతున్నాం.

6లో ▶

రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం

- సీఎం రేవంత్ సహా ప్రముఖుల హాజరు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నగరంలోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. శీతాకాలం విడిది కోసం హైదరాబాద్వచ్చిన రాష్ట్రపతి శుక్రవారం రాత్రి తేనీటి విందు ఇచ్చారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే దంపతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రులు, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి కూడా విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు, ఎంపీలు, సీఎస్ శాంతికుమారి తదితరులు రాష్ట్రపతి ఎట్ హోంకు హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతి ఒక్కరిని కలిసి కాసేపు మాట్లాడారు. అనంతరం అందరూ రాష్ట్రపతితో ఫొటోలు దిగారు. ఎట్ హోం కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ మారాయి. కాగా, రాష్ట్రపతి ముర్ముతో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా కలిసి ఫొటో దిగారు. కాగా, డిసెంబర్ 18న హైదరాబాద్ నగరంలోని రాష్ట్రపతి నిలయానికి శీతకాల విడది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారు. ఐదు

6లో ▶

హైకోర్టులో భారీ ఊరట

- ఆ పిటిషన్ కొట్టేసిన ధర్మాసనం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించగా ఆ ఎన్నికల్లో గులాబీ బాస్ కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అయితే.. ఆ సమయంలో ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ వాస్తవాలను వివరించకుండా గోప్యంగా ఉంచారని ఆరోపిస్తూ 2019లో సిద్దిపేట జిల్లా మామిడ్యాలకు చెందిన టీ. శ్రీనివాస్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసీఆర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఉన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

6లో ▶

వాహన దారులకు గుడ్ న్యూస్

- పెండింగ్ చలానాలపై భారీ రాయితీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో వాహనదారులకు రేవంత్ సర్కార్ ఎగిరిగంతేసే వార్త వినిపించారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న చలాన్లపై భారీ ఎత్తున డిస్కౌంట్ ఇచ్చేందుకు పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గతేడాది కూడా పెండింగ్ చలానాలపై రాయితీ ఇవ్వగా ఏకంగా రూ.300 కోట్ల వరకు చలానాలు వసూలైన విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది కూడా మరోసారి చలాన్లపై డిస్కౌండ్ ఇచ్చేందుకు పోలీస్ శాఖ నిర్ణయించింది. అయితే గతంలో ఇచ్చిన రాయితీ కన్నా ఎక్కువగా డిస్కౌంట్ ఇవ్వాలని నిర్ణయించారు. 50 నుంచి 90 శాతం వరకు ఆయా వాహనాలపై రాయితీ ఇస్తూ పెండింగ్ చలానాలను క్లియర్ చేసుకుని అద్భుత అవకాశాన్ని కల్పించింది. అయితే ఈ ఆఫర్ డిసెంబర్ 26 నుంచి జనవరి

6లో ▶

కొత్త క్రిమినల్ చట్టాల అమలుతో నవయుగం మొదలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంటులో 3 క్రిమినల్ శిక్షా స్మృతి బిల్లులు ఆమోదం పొందడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక పెద్ద మార్పు అని, కొత్త పరిణామాల ప్రారంభానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ముఖ్యమైన సంఘటనగా ప్రధాని మోదీ దీనిని అభివర్ణించారు. దీనితో మన దేశంలో వలస పాలన చట్టాలకు కాలం చెల్లిందని అన్నారు. భారత చరిత్రలో ఈ కొత్త చట్టాలు అమలుతో ప్రజా సేవా, సంక్షేమం విషయంలో నవయుగం ప్రారంభమవుతుందని అన్నారు. ట్విట్టర్ చేసిన పోస్టులో ప్రధాని నరేంద్ర మోడీ "భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, 2023, భారతీయ న్యాయ సంహిత, 2023 మరియు భారతీయ సాక్ష్యా అధినియం, 2023 ఆమోదించడం మన చరిత్రలో చాలా ముఖ్యమైన ఘట్టమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ బిల్లులు భారతీయ శిక్షా స్మృతి స్థానంలో భారతీయ న్యాయ (రెండవ) సంహిత, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష(రెండవ) సంహిత, ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష(రెండవ) బిల్లు రూపాంతరం చెందుతాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. సంస్కరణల పట్ల

6లో ▶

ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం

- గణితంలో రాణిస్తే ఉన్నత విద్యలు సులభంగా సాధిస్తారు ఆచార్య సోమన్ అభయ్ అనంత్

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఈరోజు జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల మాదాపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ఆచార్యులు సోమన్ అభయ్ అనంత్ విచ్చేసి శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బసవలింగం, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సోమన్ అభయ్ అనంత్ మాట్లాడుతూ భారతీయులు సున్నాను కనుగొనడం వలన సంఖ్యలను సూచించడం, వాటితో గణన సులువుగా మారింది. దానితో సున్నాను ఉపయోగించిన దశాంశమానాన్ని ఈనాడు ప్రపంచమంతా ఉపయోగిస్తున్నారు అని అన్నారు. భారతీయ గణిత చరిత్రకు శ్రీనివాస రామానుజన్ మెరుగులు దిద్దారు. డిసెంబరు 22ను భారతదేశ వ్యాప్తంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము. గణితశాస్త్రం పట్ల అవగాహన పెంచడానికి, నిత్య జీవితంలో మానవాళికి అభివృద్ధికి ఎలా దోహద పడుతుంది అనే విషయాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఉన్నత పాఠశాలలలో, కళాశాలలలో, విశ్వవిద్యాలయాలలో జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర అధ్యాపకులు సత్యనారాయణ, నరోత్తమ రెడ్డి, హసీనా బేగం, విద్యార్థిని విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు పాల్గొన్నారు.

శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోనీ శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా డెవలప్మెంట్ కమీషనర్, హ్యాండ్లూమ్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఆధ్వర్యం లో విచ్చేసిన చేనేత హస్తకళా కళాకారులూ ఈరొజు ఉదయం నుండి రాత్రి వరకు శిల్పారామం ఆవరణంలో కొలువుతీరి ఉంటారు. భారతదేశం లో వివిధ రాష్ట్రాలకి చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. ఈరోజు యంపీ థియేటర్ లో ప్రముఖ నాట్యాచార్యులు విశ్రాంత ప్రొఫెసర్ భాగవతుల సేతురాం,శిష్య బృందం ప్రదర్శించిన అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నవి. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారి స్పాన్సర్ చేసిన అస్సాం రాష్ట్రానికి చెందిన గౌతమ్ కుమార్ దాస్, బృందం ప్రదర్శించిన బిహు డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి కల్యాణ మండపం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపం భూమి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, అనంతరం అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, జోగిపేట్ భాస్కర్, లింగయ్య, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, యాదవ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, అఖిలేష్ శర్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో శతాబ్ది ఉత్సవాలు

ఈనెల 24 నుండి ప్రారంభం

అభిషేక సమన్వయకర్త మహావాది వినోద్ కుమార్

మంథని (ప్రశ్న న్యూస్) ఈనెల 24 ఆదివారం మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించ తలపెట్టినట్లు కార్యక్రమ నిర్వాహకులు అభిషేక సమన్వయకర్త మహావాది వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ మంథని మహాగణపతి దేవాలయంలో అన్యోన్య బ్రాహ్మణ సహాయంతో గణపతి శీర్ష సహస్రాభిషేకం జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్త జనులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ గణనాథుని యొక్క ఆశీస్సులు పొందాలని తెలిపారు. ప్రథమ పూజ్యుడైన గణనాథుని విశేష అభిషేకములు చేయడం వల్ల సమస్త మానవాళికి ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆయన తెలిపారు. లోక కళ్యాణార్థం మంథని శ్రీ మహాగణపతి ఆలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అభిషేక కార్యక్రమం అనంతరం శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లుఆయన తెలిపారు. అనంతరం మంత్రపురి శ్రీ గణేశాస్తకం ఆవిష్కరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రజాపాలనకు నిదర్శనం ప్రజా వాణి కార్యక్రమం

- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

- ప్రజావాణి కార్యక్రమానికి భారీగా తరలివస్తున్న ప్రజలు

- సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజావాణి కార్యక్రమం ఒకటని,ప్రతి మంగళ,శుక్రవారాల్లో ప్రజాభవనలో ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వచ్చి నాయకులకు,అధికారులకు విన్నవించుకుంటున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రజావాణి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యలపై ప్రజావాణి ఇంచార్జ్ కలెక్టర్ హరి చందన కు స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ప్రధానంగా బసవతారకం నగర్,కేశవ్ నగర్ ఇండ్ల పట్టాలు,కనమేట్ భూ సమస్య పరిష్కారం, ఎల్లమ్మబండ బస్తి బస్ సౌకర్యం,చంద్రనాయక్ తండా కనమేట్ స్మశానవాటిక స్థలం సమస్యలు, రెండు పడక గదుల ఇళ్ళు,భూ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,తదితరలు పాల్గొన్నారు.

యువత దేశం కోసం కృషి చేయాలి,

జిల్లా స్థాయి యువజన వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా .

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జనవరి 12 న స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా, యువజన వారోత్సవాల్లో భాగంగా స్థానిక వైస్రాయ్ గార్డెన్ లో శుక్రవారం జిల్లా స్థాయి యువజన వారోత్సవాలు ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భారత దేశం చాల పెద్ద దేశం అని , భారతదేశం లోఉన్నసంస్కృతి,సంప్రదాయాలను , బాషా లను యువత గౌరవించాలని ,యువత దేశం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాతృ భూమి పైన గౌరవం ,ప్రేమ ను కల్గి ఉండాలన్నారు. యువత శక్తి గొప్పదని ,యువత ఎన్నో బాధ్యతలను కల్గి ఉండాలన్నారు. మెదక్ జిల్లాలో యువత అసెంబ్లీ ఎన్నికల లో చాలా మంది నూతన ఓటరుగా నమోదు చేసుకొని,ఓటుహక్కు వినియోగించి రాష్ట్ర%శీ% లో ఓటు హక్కు వినియోగం లో మెదక్ జిల్లా కు ద్వితీయ స్థానం దక్కిందన్నారు. యువత సన్మార్గం లో ప్రయణ%శీ% చేయాలన్నారు. యువత ప్రాథమిక విద్య నుంచే బేసిక్స్ మీద పట్టు సాధించాలని ,ప్రాథమిక స్థాయి నుంచే విజ్ఞన నిర్మాణం లో శ్రాస్తల మీద పట్టు సాధించి ఉన్నత స్థాయి లో యూపీఎస్సీ గ్రూప్ వన్ , గ్రూప్ 2 ,లాంటి ఉన్నత ఉద్యోగాలను సాధించి కన్న తల్లి తండ్రుల యొక్క గౌరవాన్ని పెంచాలన్నారు. ఉన్నతమైన భవిషత్ కోసం కలలు కలలన్నరు. మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయి లో ఎన్నో ఉన్నతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో బాగంగా ప్రాథమిక విద్య లో "తొలిమెట్టు " ,6వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు "ఉన్నతి " 10 వ తరగతి వారికి "లక్ష్య " లాంటి ఎన్నో నూతన విద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ కార్యక్రమ లను ఉపయోగించి ఉన్నత స్థాయి లో ఉండాలన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి సెల్ ఫోన్లు,యూట్యూబ్,సోషల్ మీడియా లాంటి వాటి మీద సమయం వృద చేసుకోవొద్దని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్, లిక్కర్ లాంటి వాటిని సమూలంగా నిర్మూలిస్తు%శీ%దని ,డ్రగ్స్,లిక్కర్ జోలికి పోకుండా యువత సన్మార్గం లో ప్రయాణించి ,బంగారు భవష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు , జిల్లా ఇంటర్ విద్య అధికారి సత్యనారాయణ ఉపాధ్యాయులు రామారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులను కాపాడాలి.

జాతీయ వినియోగ దారుల దినోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు.

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరా శాఖ అధ్వర్యంలోని, స్థానిక పౌర సరఫరా శాఖ సమావేశ మందిరంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగ దారులకుహక్కులుఉంటాయని,వినియోగ దారుల హక్కులని కాపాడాలని,వినియోగ దారుల హక్కుల చట్టం 1986లో అమలులోకి వచ్చిందని ఈ హక్కును కొన్ని మార్పులు చేర్పులతో 2019లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారని అన్నారు. వినియోగ దారులు రాయితీలు,ఉచిత ప్రకటనలు లాంటివి ఆన్లైన్ లో చూసి మోసపోవొద్దని, ఇలాంటి మోసపురిత ప్రకటనల్ని నమ్మొద్దని ఉచిత వైఫై ద్వారా హకర్లు సులువుగా దోచేస్తారని, పాస్వర్డ్ లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీ లను ఇతరులతో పంచుకోవద్దని, వినియోగాదారుడు ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తున్నప్పుడు వస్తువు తయారి చిరునామా, వస్తువు తయారి తేది, వస్తువు గడువుతేది, కస్టమర్కేర్నెంబర్లను సరిచుసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్ సిస్టం, మొబైల్ ఆప్ ల ద్వారా చెల్లింపులు జరిపే ముందు వినియోగ దారులు తగు జాగ్రతలు పాటించాలని అన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా వస్తువు కొంటే రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వినియోగదారులు మోసానికి గురి అయితే జిల్లా వినియోగ దారుల సమాచార కేంద్రం లో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి బ్రహ్మ రావు, లీగల్ మెట్రాలజి అధికారి సుధాకర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబెర్ మొగులయ్య, డాకూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ , అమిత్ షా దిష్టిబొమ్మ దానం చేసిన

డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

మెదక్ ప్రతినిధి(ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో పార్లమెంటులో 141 మంది ఎంపీ లను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి నరేంద్ర మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుంది. పార్లమెంట్ మీద జరిగిన దాడి భారత రాజ్యాంగం వ్యవస్థ మీద దాడి జరిగినట్టు భావించి. పార్లమెంటుపై అగంతకులు చేసిన దాడి పట్ల సభలో చర్చించాలని అడిగిన ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులను ఆ ప్రజాస్వామికంగా సస్పెన్షన్ చేయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. భారత పార్లమెంటు పైన దాడి అంటే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన జరిగిన దాడిగా భావించాలి. భారత పార్లమెంటను రక్షించుకోలేని బిజెపి పాలకులు ఈ దేశాన్ని ఏమి కాపాడుతారు. ఈ దేశ రక్షణను ప్రధాని మోడీ గాలికి వదిలేశారు. పార్లమెంట్ పై జరిగిన దాడితో ప్రపంచ దేశాల్లో భారత దేశ విలువ ఎంత దిగజారిందో దేశ ప్రజలు ఆలోచన చేయాలి. దేశ చరిత్రలో కనీ విని ఎరగని విధంగా పార్లమెంటు సభ్యులను 141 మందిని సస్పెండ్ చేయడం దుర్మార్గం అన్నారు. ప్రశ్నిస్తే కేసులు, పార్లమెంట్ నుంచి బహిష్కరణ స్వేచ్ఛ, భావ ప్రకటన లేకుండా నియంత్రత్వ పోకడలతో మోడీ పాలన సాగుతుంది అనడానికి ఎంపీల సస్పెన్షనే నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యవాదుల్లారా కలిసి రండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం భారతదేశాన్ని రక్షించుకుందాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వానికి తోడ్పాటు కల్పిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి, హంసి భాయి,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ హత్నూర మండలం అధ్యక్షులు క్రిష్ణ శివంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, చిల్పిచెట్ మండలం అధ్యక్షులు నారయణ రెడ్డి నర్సాపూర్ మండల్ మహిళా అధ్యక్షురాలు వినోద, నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్ నర్సాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,ఉపాధ్యక్షులు నర్సింలు,హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, కృష్ణ, మాజీ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గం యుత్ కాంగ్రెస్ నాయకులు సందీప్,మనిదీప్,శ్రీకాంత్ నర్సాపూర్ మండలం ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ నర్సాపూర్ మండలం ఒబిసెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ శివంపేట్ మండల్ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, సీతారాంపూర్ మన్నె వెంకటెష్, సుదీర్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజనేయులు, శ్రీశైలం యాదవ్ మల్లేష్ యదవ్ యుత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ జన్మదినం ను ఘనంగా జరుపుకున్న సన్షైన్ స్కూల్

ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా రూరల్ ధర్పల్లి మండలంలోని సన్షైన్ స్కూల్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా మ్యాథమెటిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు సింబల్స్ యొక్క వేషధారణ ధరించి అవి మనకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. తదుపరి మ్యాథమెటిక్స్ బోధించి న ఉపాధ్యాయురాలు అయిటి శిరీష మేడంకు పిల్లలందరూ బహుమతి నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆయేటి శిరీష, కరస్పాండెంట్ ఇంజపురం మహేందర్, డైరెక్టర్ గంగరాజుల సుమలత, టీచర్స్ దివ్య, రేఖ, వర్షిని, కమల, అనూష, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామకంఠం లొ ఉన్న దుర్గమ్మ పోచమ్మలకు ఘనంగా బోనాలను సమర్పించారు. తృతీయ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అందంగా పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బోనం నెత్తిపై పెట్టుకొని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగిస్తూ అమ్మ దీవించు తల్లి అంటూ దుర్గమ్మ పోచమ్మలకు నైవేద్యంతోపాటు బోనాలను సమర్పించారు .

ముందుగా ఉదయాన్నే ఘటాన్ని ఎదుర్కొని గ్రామ పొలిమేర రలోని ఎస్సీ కాలనీలో ఉన్నటు వంటి లందకు డోలు వాయిద్యాలతో వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమా రాజగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్,రామకృష్ణ గౌడ్, యాదగౌడ్, దుర్గ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రాజా గౌడ్ రాజేందర్ గౌడ్, కిరణ్ గౌడ్, బుమగౌడ్, నారా గౌడ్ శేఖర్ గౌడ్, పాపా గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్,రామా గౌడ్ ,శివకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్, కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ సి పి సుధీర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాచకొండ మీడియా క్లబ్ (ఫౌండర్) అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) నేరేడుమెట్ కమిషనర్ ఆఫీస్ లో రాచకొండ మీడియా క్లబ్ (ఫౌండర్) అధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన రాచకొండ కమిషనర్ జి. సుధీర్ బాబు ని మొక్క కుండితో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాచకొండ మీడియా క్లబ్ (ఫౌండర్) అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గౌలికర్ భాను ప్రకాష్, సంయుక్త కార్యదర్శి తుసకి రామ్ రెడ్డి, సభ్యులు కమలాకర్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

SRINIVASA RAMANUJAN
HAPPY MATHEMATICS DAY

సిరికొండ (ప్రశ్నన్యూస్) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రాన్ని ప్రత్యేకంగా డ్రాయింగ్ వేసి,గణిత శాస్త్ర విభాగంలోని పలు అంశాలను ప్రదర్శనల ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ వందనా, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సరిత, కవిత, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

గణిత శాస్త్రం ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థి గ్రహించాలి

ZPHS - SURARAM
Mandal : Koilkonda, Dist: Mahabubnagar

కోయిలకొండ (ప్రశ్నాన్యూస్) మండల పరిధిలోని సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి.రాంమోహన్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తారని, గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ముఖ్యంగా జాతీయ గణిత దినోత్సవం నాడు గణిత శాస్త్రంలో రామానుజన్ సాధించిన గొప్ప విజయాలను గుర్తుచుసుకోవడానికి, మన దైనందిన జీవితంలో గణిత శాస్త్రం ప్రతిభింబించే ప్రాముఖ్యతను, అలాగే ఈ రోజు చరిత్ర గురించి ప్రతి విద్యార్థి తెలిసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కిషన్, జగదీష్ రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, మల్లీకార్జున్, సంతోష్ జీ, తదితరులు పాల్గోన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిలు పంపిణి చేసారు.

స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాల పంపిణీ

YUVATHARAM YOUTH ASSOCIATION

వాజేడు (ప్రశ్న న్యూస్) వాజేడు మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు (ఫ్రీడమ్ ఫైటర్ బుక్స్) శానిటరీ ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంల యువతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథం కార్యదర్శి, చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ చిడెం సాయి ప్రకాష్ పాల్గొన్నారు. కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దానికి అనుగుణంగా చదవాలని చెప్పడం జరిగింది. చేయూత సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్ మాట్లాడుతూ మీరు చదువుతుంటే మాలాంటి స్వచ్ఛంద సంస్థ వాళ్ళు మీకు ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తుంటారు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ టీచర్స్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

సేవ కోసం జీవితం "త్యాగం"

- మేటి సం''క''ల్పం "పంజా" విసిరేనా.?

- త్యాగశీలి కల్పనకు అడుగడుగునా అడ్డంకులే

- ఉన్నత ఉద్యోగ త్యాగం ప్రజాసేవ కోసమే అంకితం

- సుస్థిర ప్రజాసేవ సంకల్పం కలిగిన "కల్పన" భవిష్యత్తుకు భరోసా వరిస్తుందా.?

- ఆదిలోనే అణిచివేయబడ్డప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మేల్కొని ముందుకు సాగుతుంది

- మల్లయ్య "మనవరాలా" మజాకా ఒంటరి పోరుతో గులాబీ" బాస్" మదిలో స్థానం సంపాదిస్తుంది

- భీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ మహిళా నాయకురాళ్లలో అత్యంత జ్ఞానవంతురాలు

- 20సం విద్యాసేవ 5సం ట్రస్ట్ సేవలు దయన్న శిష్యురాలిపై సర్వత్ర అభిమాన చర్చలు

- వరంగల్ పార్లమెంట్ బరిలో పట్టున్న సామాజిక మహిళా నేతగా పంజా. కల్పన

- ఉపాధ్యాయురాలు కాస్త రాజకీయ సేవకురాలుగా జీవిత పరీక్షకు సిద్ధంకానున్నారు

గులాబీ పార్టీలో "కల్పన" పట్టు సాదించాని ప్రజలు కోరుకుంటున్నారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) త్యాగమూర్తీల జీవిత చరిత్రలో ప్రస్తుతం పంజా కల్పన నిలిచిపోనున్నారు. చరిత్ర ఒరవడికి శ్రీకరం చుట్టనున్న గులాబీ బాస్ మాజీ సీఎం కేసీఆర్ దృష్టిలో వరంగల్ పార్లమెంటు స్థానం పోటీ అత్యంత కీలకంగా మారిపోయిందని గులాబీ శ్రేణుల్లో పట్టుసాధింపు చర్చ కొనసాగుతుంది. పలువురు ముఖ్యనాయకుల పేర్లతోపాటు ప్రస్తుత ఎంపీ పేరును పరిగణలోకి తీసుకొని గెలుపు కోసం తీవ్రంగా పరిగణిస్తూ శ్రమిస్తున్న గులాబీ బాస్ ఆలోచలో ఉన్నపాటుగా పంజా కల్పన పేరు ప్రస్తావనలోనికి వచ్చినట్టు విశ్వాసనీయ సమాచారం. సేవా, త్యాగానికి మారుపేరుగా పిలుచుకునే పంజా కల్పన వరంగల్ పార్లమెంట్ స్థానంలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తూ "సెంటర్ ఆఫ్ అట్రాక్షన్" కలిగిన మహిళ సేవా నాయకురాలుగా పేరు గడిస్తున్నారు. మహిళా నాయకురాలిగా మంచి పేరున్న కల్పనకు మంచి రోజులు రాబోతున్నాయని గులాబీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. తన త్యాగమే తనకు" బలం" తను

అణిచివేయబడిన విధానమే తన రాజకీయ భవిష్యత్తుకు పునాది ఆయుధంగా మలుచుకొని అవమానాలు కృంగదీసినప్పటికీ అణిచివేతలు వ్యక్తిగత ఎదుగుదలపై కక్షసాధింపు చర్యలు కొనసాగించబడినప్పటికీ పంజా కల్పన ఆత్మవిశ్వాసం, వ్యక్తిగత పోరాటం ముందు అదృశ్య శక్తుల,వ్యతిరేక పోరాటాలు బలాదూర్ కావాల్సిందేనని గులాబీ శ్రేణులు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు. సస్యశ్యామలమైన మంచి మనసుతో పేద విద్యార్థుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న పంజా కల్పన ఉద్యోగరీత్యా స్కూల్ అసిస్టెంట్ "మ్యాథ్స్" ఉపాధ్యాయురాలైనప్పటికీ సేవా పటిత్వంలో ఎనలేని కీర్తి, ప్రతిష్టలు అధిరోహించారు. తన సొంత పిల్లలనిద్దరిని తనతోపాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన ఉపాధ్యాయురాలిగా తన ఉన్నత భావాల్ని సమాజానికి ఆదర్శవంతంగానిలిపి చూపించగలిగారు. సాంకేతిక రాజకీయాలకు దీటుగా ప్రశ్నించగల సమర్థవంతురాలై వరంగల్ పార్లమెంటు స్థానం పోటీ కొరకు పాటుపడుతున్నారు. మహిళ రాజకీయ నాయకురాల్లను అతి చిన్న చూపుచూస్తూ అవహేళన పరుస్తున్న నేటి కుల్లు రాజకీయాల నాయకుల మధ్య ఎర్రబెల్లి దయన్నను అనుసరిస్తూ రాజకీయ ఎత్తుపల్లాలను, ఎత్తుగడలను అలవోకగా అభ్యసించి తను విశ్వసించిన సేవా లక్ష్యసాధనలో ఒంటరి పోరాట యోధురాలై పార్లమెంటు ఎన్నికల్లో పోటీ పోరాటం చేయడం కోసం సంసిద్ధురాలైంది. రాజకీయ పలుకుబడి అంగు, ఆర్భాటంలేవి లేకున్నా సంపూర్ణమైన రాజకీయ పరిజ్ఞానవంతురాలుగా పేరు సంపాదించుకుంటుంది. కల్పన సంకల్పం గొప్పదని ఆచితూచి అడుగు వేస్తూ ఆచరణకు సాధ్యం కానీ అమల్లను ప్రశ్నించడంలో సాంకేతిక పరిజ్ఞానం కలుగలుపు చేసుకుంటుందని మేధావులు అభివర్ణిస్తున్నారు. వేలమంది ఉపాధ్యాయులు పంజా .కల్పన రాజకీయ భవితత్వంపై ఆతృతంగా ఎదురుచూస్తూ వరంగల్ పార్లమెంట్ స్థానంలో పోటీచేస్తే తప్పకుండా గెలిపించుకొని తీరాలని ఆత్రుతంగా ఎదురుచూస్తున్నారు. వంశపారంపర్యంగా త్యాగదనుల కుటుంబంలో పుట్టి పెరిగిన కల్పన ప్రజాసేవ కొరకు ఉద్యోగ జీవితాన్ని త్యాగంచేసి రాజకీయ ఆరంగేట్రంలో అడుగడుగునా అణచివేయబడినారు. ఆమె ఒక సామాన్య విద్యావేత్తగా గణిత శాస్త్ర విభాగ ఉపాధ్యాయురాలిగా సేవా త్యాగానికి మారుపేరుగా కొనసాగిన తన జీవన విధాన శైలిలో చోటు చేసుకున్న హఠాత్ పరిణామాలు ,పిడుగు లాంటి పెరుమార్పులు సంభవింపచేయబడగా..... ఉన్న ఉద్యోగం వదులుకొని రాజకీయ రంగ ప్రవేశం చేసే అవకాశం కాస్త చేజారి జీవితమే అంధకారమై రోడ్డున పడ్డ దుస్థితి నేటికీ తన జీవన విధానంపై అనుకోలేని దెబ్బలు తీసాయి.

మదిలోవేదన - మనసులోఆలోచన..

ఉన్న కాస్త ఉద్యోగాన్ని ఒదులుకొని ప్రత్యక్ష ప్రజాసేవకు పూనుకున్న తీరుపై పంజా.కల్పన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం విఆర్ఎస్ తీసుకొని 25 సంవత్సరాల సర్వీసును త్యాగం చేసి ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయ తొలి అడుగు వేసిన పంజా కల్పనపై రాజకీయ కుట్రదారుల బాణస్రాలు తన ఎదుగుదలపై ప్రారంభ దశలోనే కోలుకోలేని దెబ్బలుతీసి ఇబ్బందులకు గురిచేసాయి . తొర్రూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ మెంబర్గా పోటీలో నిలువాలనుకున్న తనను సొంత పార్టీ నాయకులే అడ్డుకొని తన ఎదుగుదలను ఆరంభంలోనే అడ్డుకట్టవేసి టికెట్ రాకుండా చేయడం మూలాన "కల్పన" మదిలో ఎక్కడలేని వేదన కలిగింది. ఎర్రబెల్లి దయన్న శిష్యురాలిగా రాజకీయ సేవా జీవితం ప్రారంభిద్దామనుకున్నా కల్పనకు టికెట్ కేటాయింపులో మొండిచేయి తగలడంతో ఒక్కసారిగా తన జీవిత అంధకార భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన విధానాన్ని గుర్తుకు చేసుకొని గుండెలనిండా వేదనపడ్డారు.

మనసులో దృఢమైన సేవా సంకల్పం కలిగి ఉన్నప్పటికీ అందివచ్చిన అవకాశం కోల్పోవడంతో తన మనసులో జీవనం మునగడపై పునరాలోచన మొదలుపెట్టారు. ఎక్కడైతే కోల్పోయానో అక్కడే సాధించాలనే విశ్వాస సంకల్పంతో దయన్న" సేవా ట్రస్ట్"కు వెలకట్టలేని సేవలందిస్తూ తన రాజకీయ సేవా జీవితాన్ని పున:ప్రారంభించారు.

బలాఢ్యుల చేతిలో భంగపాటు..

ఉన్నత భావాలతో కలిగిన పంజా కల్పన రాజకీయ జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేయాలని ముమ్మర ప్రయత్నాలు చేసిన సొంత పార్టీ బలాఢ్యులైన రాజకీయ నాయకుల చేతిలో బంగపాటు కలిగిన పంజా. కల్పన తన రాజకీయ జీవితాన్ని ఆరగేట్రంలోనే అందలమెక్కాలనే ఆలోచన చేయకుండా తనకు కలిగిన బంగపాటును దిగమింగుకొని మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ముందుకు కొనసాగిన తీరు మేధావి రాజకీయాలకు దారితీస్తున్నట్లు అద్దంపట్టిన విధానాన్ని కొనసాగిస్తున్నారు. తొర్రూరు మండలంలో వార్డు కౌన్సిల్ మెంబర్గా అవకాశం కోసం ముమ్మర ప్రయత్నాలకు కొనసాగించినప్పటికీ విలువైన తన త్యాగానికి అగ్ని పరీక్షగా మారిన కౌన్సిలర్ మేంబర్ సీటు నిరాకరణలో తనపై అవిశ్వాసం ప్రకటించిన రాజకీయ పార్టీ నాయకులపై సైతం విశ్వాసం ప్రకటించి దయన్న ట్రస్ట్ సేవలో నిమగ్నురాలై అంచలంచెలుగా ఎదిగిన తీరు ముమ్మాటికి ఆదర్శవంతమైనది. ట్రస్ట్ సేవలో వేల మంది విద్యార్థులను కూడగట్టుకొని ప్రభుత్వ ఉద్యోగ పరీక్ష పోటీ తర్ఫీదుకు శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి ఉపాధ్యాయురాలు కాస్త అధ్యాపకురాలిగా మారి తన రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల మహిళల జీవితాల్లో ఆర్థిక ఎదుగుదలను పెంపొందించడం కొరకు ఏకైక లక్ష్యసాధన ఆశయాలతో సెర్ఫ్, స్త్రీనిధి సహాయ, సహకారాలతో 10 వేలమంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కల్పించి కుట్టు మిషన్లను పంపిణీ చేసి బృహత్కార మార్గదశలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్గా సామాన్య మహిళల జీవితాలలో వెలుగులు నింపే దిశ ,నిర్దేశ మార్గాలను నెలకొల్పగలిగినారు. మహిళా సాధికారతలో కీలక పాత్ర పోషిస్తూ క్రమకమేనా ట్రస్ట్ సేవలందిస్తూనే మరుగున పడ్డ తన రాజకీయ సేవా జీవితాన్ని తిరిగి ప్రారంభించే కోణంలో సేవా శక్తిమంతురాలిగా ఎదుగుదలకు తనకప్పగింపబడిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ బాధ్యతలు సహాయపణంగా పెట్టుకుని అట్టి సదవకాశాన్ని అప్పగించిన ఎర్రబెల్లి దయన్నకు కృతజ్ఞతలు చెప్పుకుంటూనే అనిచివేతను, అవమానాలను అధిగమించి వరంగల్ పార్లమెంటు బరిలో పోటీలో నిలిచే మహిళ రాజకీయ నాయకురాలిగా శక్తి, సామర్థ్యాలు సంపాదించుకున్నారు.

త్యాగపోరాటం ఫలితాన్నిచ్చేనా.?

సంపన్నులకు నిలయంగా మారిన రాజకీయ వేడి వాతావరణంలో మహిళలు రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకొని, నిర్మించుకోవడం ముమ్మాటికి కష్టమైనప్పటికీ రాజకీయాల్లో నిలదొక్కుకొని, నిలబడడం అన్ని సౌకర్యాలు కలిగిన బలమైన రాజకీయ నాయకుల వల్లనే కాలేకపోతున్న సందర్భాలు ప్రస్తుత రాజకీయాల్లో నెలకొంటున్నాయి. ఉద్యమస్ఫూర్తితో కొంతమంది ,రాజకీయ స్ఫూర్తితో మరికొంతమంది ఎన్నికలబరిలో నిలబడడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రజాసేవే జీవితంగా భావించిన కొంతమంది నాయకులు, నాయకురాల్లు వాళ్లజీవితాలను త్యాగం చేసుకుని ప్రజాసేవ కోసం పరితపిస్తున్న పరిస్థితులను వీక్షిస్తున్నాము .అందులో భాగంగానే పంజా. కల్పన తన జీవితంలో సర్వంకోల్పోయి బాధలను అనుభవిస్తున్న పరిస్థితుల నుండి రాజకీయ నాయకురాలిగా శక్తి, సామర్థ్యాలను కూడబెట్టుకున్న పరిస్థితులను ఎల్లవేళలా అభినందించాలి. త్యాగానికి తగిన ఫలితం దక్కకపోయినప్పటికీ త్యాగాలతో ఫలితాలు వరిస్తాయనే బలమైన సంకల్పమే "కల్పన" రాజకీయ శక్తిగా ఎదుగడానికి దోహదపడినాయని విశ్వసించాల్సివుంది. ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానం కోసం పోటీలో నిలుస్తున్న నాయకుల త్యాగాలలో పంజా.కల్పన త్యాగం అత్యంత విలువైనదని సామాన్య ప్రజల నుండి మొదలుకొని మేధావి వర్గం వరకు అభివర్ణిస్తూ అభినందిస్తున్నారు. అన్ని కోలిపోయిన స్థితిలోనుండి రాజకీయ శక్తిగా ఎదగడం మామూలు విషయం కానప్పటికీ సేవా కుటుంబంలో జన్మించిన దాసరి మల్లయ్య పూర్వపు కాంగ్రెస్ నాయకుని మనవరాలుగా పంజా .కల్పన తన తాత సేవా ఆశయాలపై మక్కువతో ముందుకు దూసుకుపోతున్న తీరు సర్వప్రజాభిమానాలు పొందుకుంటున్నారు. నిస్వార్థమైన తన త్యాగంపై బలమైన విశ్వాసంతో ముందుకు సాగుతూ లక్ష సాధనను చేరువయ్యే విధంగా ప్రణాళికలు సిద్ధపరచుకుంటున్న తీరు ముమ్మాటికి ఆదర్శమైనవి.

గులాబీ భాస్ కరుణిస్తే గెలుపుఖాయం

గెలుపోటములను అత్యంత సమర్థవంతంగా బేరీజు వేయగల శక్తివంతమైన రాజకీయ నాయకుల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం గులాబీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రప్రదమైన నాయకునిగా గుర్తింపు సాధించారు. సమకాలిన రాజకీయాలలో ఓటమిలో నుండి గెలుపును అందుకోవాలని రానున్న పార్లమెంటు ఎన్నికలపై నిశ్శబ్దమైన వ్యూహరచనలు సిద్ధపరుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ గట్టి ఊపు మీదున్న తరుణంలో మేధావులందరి ఆలోచన గులాబీ బాస్ పై పడింది. అనారోగ్య పరంగా విశ్రాంతి తీసుకుంటున్న గులాబీ బాస్ 40 సంవత్సరాల క్రితం వరంగల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరఫున డాక్టర్ కల్పనా దేవి మహిళా నాయకురాలిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భాలను పునరావృతం చేయాలని సరిగ్గా అలాంటి నామకరణంతోనే ముందుకు వస్తున్న పంజా.కల్పనను బలపరచాలని భావిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. అందుకోసం తగు ప్రణాళికలు సిద్ధపరచుకుంటూనే ప్రజా విశ్వాసం కూడగట్టుకోగల సమర్థవంతమైన మహిళ రాజకీయ నాయకురాలిపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. అన్ని విధాలుగా అర్హురాలైయుండి రాజకీయ విధివిధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించగల సవర్ధవంతురాలి కొరకు అన్వేషణ కొనసాగిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

ఎలాగైనా మహిళా నాయకురాలని వరంగల్ పార్లమెంటు బరిలో నిలిపి గెలిపించి తీరాలని తద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో భీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడంతోపాటు ప్రశ్నించే బలమైన శక్తిని ఉద్యమ గడ్డపై తయారు చేయాలని గులాబీ బాస్ తహతలాడుతున్నట్లు తెలుస్తుంది. అదేతరహాలో అన్ని రకాల అర్హురాలైన పంజా కల్పన పేరును మొదటి స్థానంలో పరిశీలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గులాబీ బాస్ కరుణిస్తే గెలుపు ఖాయమనే విధంగా "కల్పన" సంకల్పం సాధికారత దిశగా ముందుకు సాగగలరని వరంగల్ ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. పంజా కల్పనకు మంచి రోజులు కల్పిస్తూ ఆరంభంలో తను కూల్పోయిన అవకాశాన్ని తిరిగి కల్పించడం ద్వారా తగున్యాయం చేయాలని ప్రజలంతా మంచిమనసుతో, ముక్తకంఠంతో గులాబీ బాసును వేడుకుంటున్నారు.

సమస్యల సాధనకు నడుం బిగించాలి

UCHC - JANGAMMET

చార్మినార్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుందని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎచ్ - 1725) గ్రేటర్ హైదరాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు వీరేష్ బాబు అశాభావం వ్యక్తం చేసారు. జిఎచ్ఎంసీ పరిధిలోని జంగంమెట్ అర్బన్ కమ్యునిటీ హెల్త్ సెంటర్లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన బ్రాంచ్ ని ఏర్పాటు చేసిన సందర్బంలో ఆయన మాట్లాడుతు గత నియంత ప్రభుత్వంలో పది సంవత్సరాలపాటు ఉద్యోగుల హక్కులను కాలరాచి ఎన్నో నిర్బందాలకు గురిచేసారని విమర్శించారు. 317 జీఓతో ఉద్యోగుల స్థానికతను తారుమారు చేసారని, కనీవిన ఎరగని రీతీలో బిల్లులు నిల్చిపోయి డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, అలాగే కనీసం జీతభత్యాల చెల్లింపుల్లోని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడంలో ప్రీడేటెడ్ చెక్కులు బౌన్స్ కావడంతో సిబిల్ స్కోర్ పడిపోయి నేడు ఉద్యోగులకు లోన్లుపుట్టని పరిస్థితి దాపురించిందని దుయ్యబట్టారు. సీనియర్ నాయకులు, హైదరాబాద్ బ్రాంచ్ మాజీ అద్యక్షులు అభిమన్యు మాట్లాడుతు ఉద్యోగ,కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అవిశ్రాతంగా పోరాటం చేసి ఎన్నో విజయాలను సాధించిందని, ఉద్యోగుల సమస్యలపై చిత్త శుద్దితో ఉద్యమాలను చేసేది ఒక్క తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అనేది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ నిరంకుశ విదానాలతో ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా ఎంతో కుంగిపోయారని మళ్ళీ వారందరిలో నూతోనోత్సాహం నింపి కార్యోన్ముకులను చేయాల్సిన గురుతర భాద్యత యూనియన్ నాయకులపై ఉందని సూచించారు.కొత్తగా ఏర్పడిన ఈ బ్రాంచి సభ్యులు అనునిత్యం జిల్లాస్థాయి,రాష్ట్ర స్థాయి నాయకులతో సమన్వయం ఏర్పరచుకొని తమ బ్రాంచి సభ్యుల సమస్యల సాధనకు నడుం బిగించాలని సూచిస్తు కొత్తగా ఏర్పడిన సభ్యులకు శుభాభినందనలను తెలిపారు.రాష్ట్ర కోశాధికారి శాంత్ కుమార్ మాట్లాడుతు క్రమక్రమంగా సభ్యత్వాలను పెంచుకోవాలని, బాధ్యతాయుతంగా నెల వారి చెందాలను సేకరించుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా యూనియన్ నిబందనలకు కట్టుబడి సమస్యపై ఉద్యమించేందుకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక సమావేశంలో పాల్గోన్న జిల్లా పరిశీలకుల బృందం కొత్తగా ఎన్నుకోబడిన బ్రాంచి సభ్యులను ప్రకటించారు. వారిలో అధ్యక్షులుగా నిర్మల, కార్యదర్శిగా బగ్దాద్, కోశాధికారిగా రాజకుమారితో పాటు సభ్యుల పేర్లను ప్రకటించారు. అలాగే ఈ సమావేశానిక ముఖ్య అథితిగా హాజరైన సూపరింటెండెంట్ డాక్టర్. ఎస్.జె.వీణ కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

అమరావతి : రాజ్యాంగ బద్ధమైన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఉన్న బక్కి వెంకటయ్య మీద దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు గవర్నర్ కు ఫిర్యాదు చేసారు. వెంకటయ్య పార్టీ కండువా వేసుకుని అప్పటి అధికార బీఆర్ఎస్ కు ప్రచారం చేశారు. డబ్బుల పంపిణీ తో పాటు మందు, విందు లు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోసం పని చేశారు. రాజ్యాంగ బద్ద పదవిలో ఉంటూ ఎన్నికల ప్రచారం చేసిన బక్కి వెంకటయ్య పై చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పకుండా విచారణ జరిపితగు చర్యలుతీసుకుంటాం అని గవర్నర్ హామీ ఇచ్చారని అయన అన్నారు.

ఏసీబీ వలకు చిక్కిన అవినీతి ఎలక్ట్రికల్ చేప

- రైతు పొలంలో బోర్ కోసం లంచం డిమాండ్

మండపేట రూ 70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్ దుర్గ ప్రసాద్..మారేడుబాక విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేసే సబ్ ఇంజనీర్ ప్రసాద్ ఏసీబీ వలలో శుక్రవారం పట్టుబడ్డారు. అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య చెప్పిన కథనం ప్రకారం దుళ్ళ గ్రామానికి చెందిన ముల్లపూడి శ్రీనివాసరావు తన మామయ్య ముత్యాల గోపాలకృష్ణకు గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. నీటిపారుదల సౌకర్యం లేకపోవడంతో తన మామ పంట పొలంలో బోర్ వేయడానికి విద్యుత్ అధికారులను ఆశ్రయించారు. వీటికి సంబంధించిన ఎస్టిమేషన్ వేయడానికి దరఖాస్తు ప్రాసెస్ చేయడానికి సబ్ ఇంజనీర్ దుర్గ ప్రసాద్ 70000 రూపాయలు లంచం అడిగాడు.నెలలు గడుస్తున్న ఎస్టిమేషన్ స్లిప్ ఇవ్వకపోవడంతో ఈ విషయాన్ని రాజమండ్రి ఏసీబీ అధికారులకు రైతు శ్రీనివాస్ ఫిర్యాదు చేయడం జరిగింది. అడిషనల్ ఎస్పీ సౌజన్య పథకం ప్రకారం శుక్రవారం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఏసీబీ అధికారులు సబ్ స్టేషన్ వద్ద మాటు వేశారు. ముందుగా రూపొందించిన పథకం ప్రకారం ముళ్ళపూడి శ్రీనివాసరావు 70000 రూపాయల నగదు సబ్ స్టేషన్ లో ఉన్న సబ్ ఇంజనీర్ ప్రసాద్ కు అందజేశారు. వెంటనే ఆయన తన డైరీలో ఆ నగదు పెట్టుకోవడం జరిగింది. ఊహించని రీతిలో మెరుపు దాడి చేసిన అడిషనల్ ఎస్పీ సౌజన్య రెడ్ హ్యాండెడ్ గా లంచం తీసుకున్న దుర్గ ప్రసాద్ ను డబ్బుతో సహా పట్టివేశారు. ఈ సంఘటన మండపేటలో సంచలనం రేకెత్తించింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ ప్రజల పనులను అధికారులు డబ్బులు లేకుండా నిస్వార్ధంగా చేపట్టాలని ఈ విధంగా స్వార్థ బుద్ధితో లంచం తీసుకుంటే శిక్షకు గురవుతారని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ కార్యాలయాలు అన్ని జిల్లాల్లో ఉన్నాయని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే ముందుగా తమను ఆశ్రయించాలని ఆమె కోరారు. సబ్ ఇంజనీర్ ప్రసాద్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ ఏసీబీ దాడిలో ఇన్స్పెక్టర్లు వాసుకృష్ణ, సతీష్ , శ్రీనివాస్ ఎస్సై విల్సన్ ఏసీబీ సిబ్బంది ఉన్నారు.

పాతబస్తీలో హత్య కేసు ఛేదించిన పోలీసులు

హైదరాబాద్ నాలుగు రోజుల క్రితం ఐ.ఎస్.సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న యువకుడు బాబాఖాన్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఐఎస్ సదన్ పోలీసు స్టేషన్ లో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రోహిత్ రాజు మీడియా సమావేశంలో మర్డర్ వివరాలు వెల్లడించారు. పీడీఎస్ రైస్ అమ్ముకునే చిరు వ్యాపారులను డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న కారణంగానే ఆరుగురు కలిసి అతన్ని దారుణంగా హత్య చేసినట్లు పోలీసుల విచారణ లో తేలింది. నిందితులు చోటూ, ముబీన్, కలీం,ఫర్వాజ్, ఆమేర్, ఖలీద్ లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

మావోయిస్టుల బంద్‌కు మిశ్రమ స్పందన

బీజాపూర్ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఆటవీ ప్రాంతంలో మావోయిస్టుల బంద్ కు మిశ్రమ స్పందన లభించింది. గురువారం సాయంత్రం బీజాపూర్-అవపల్లి రహదారిపై మావోయిస్టులు సృష్టించిన హింసాత్మక ఘటనలు ప్రభావం చూపించాయి. .బీజాపూర్ అవపల్లి రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచాయి. ఘటన జరిగిన 14 గంటల తర్వాత పోలీసులు ఘటనాస్థలనికి చేరుకున్నారు. ..రోడ్డుపై మావోయిస్టులు కూల్చిన చెట్లను తొలగించి ట్రాఫిక్ను పునరుద్ధరించారు.

మమ్మల్ని ఆదుకోండి

- హోంగార్డుల వినతి

హైదరాబాద్ ఉమ్మడి రాష్ట్రంలో తొలిగించిన 250 హోమ్ గార్డు లు తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. వెంటనే తమను విధులోకి తీసుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని హోమ్ గార్డు లు కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని ఆర్డర్ కాపీ లు లేవని మమ్మల్ని అన్యాయంగా తొలిగించారని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళాము కానీ స్పందించలేదన్నారు. హోమ్ గార్డు ల సమస్యను సిఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని జగ్గారెడ్డి తెలిపారు. 250 మంది హోమ్ గార్డు లను విధులోకి తీసుకోవాలని సిఎం రేవంత్ ను కోరతానన్నారు.

ముక్కోటి ఏకాదశి ఉపవాసం ఎంతో ప్రాశస్తనీయం



హిందువు పండగలలో అత్యంత ముఖ్యమైనది ముక్కోటి ఏకాధశి. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండు పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచి ఆ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారు తమకు వైకుంఠ ప్రవేశం కల్పించాలని వారు కోరారు. కావున ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తర ద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరుపతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువు నుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువును శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చి జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. అలాగే ఈ రోజే గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

రవికుమార్.సంతోజు

అంతర్రాష్ట్ర డ్రగ్ ముఠా గుట్టు రట్టు చేసిన

వనస్థలిపురం పోలీసులు

రాచకొండ బెంగళూరు నుండి హైదరాబాద్ కు డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు నిందితుల్ని ఎస్ ఓ టి ఎల్ బి నగర్ పోలీసులు సహాయంతో వనస్థలిపురం పోలీసులు అరెస్ట్ చేశారు, వీరు వద్ద నుండి 30 గ్రామ్స్ ఎండిఎంయే , రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే, రాజమండ్రి కి చెందిన వీరం నాగేశ్వరరావు, సూర్యాపేట కి చెందిన జితేందర్ ఇద్దరు స్నేహితులు, నాగేశ్వరరావు కుకట్పల్లిలో షేక్ సైన్స్ లైసెన్స్ లో పని చేయగా జితేందర్ తెలుగు సినిమాల్లో డబ్బింగ్ సౌండ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. బెంగళూర్ కి చెందిన నైజేరియన్ వ్యక్తి వద్ద నుంచి నాగేశ్వర్ రావ్ గ్రాము 2వేలకు కొనుగోలు చేసి హైద్రాబాద్ లో 10వేలకు విక్రయిస్తున్నారు. ఈ నెల 21వ తేదీనాడు నిందితుల ఇద్దరు బెంగళూరు వెళ్లి ఎండిఎంయే డ్రగ్స్ కొనుగోలు చేసి వస్తుండగా వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు.

మనోరంజన్ బ్యాంక్ నోట్లతో మోసం

- ముగ్గురు నిందితులు అరెస్ట్

మల్కాజిగిరి అమాయక ప్రజలను ఎంచుకుని మనోరంజన్ బ్యాంక్ నోట్లను నకిలీ నోట్లుగా చెబుతూ మోసానికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఎల్బీనగర్ పోలీసులు సహాయంతో ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీరి వద్ద నుండి 60 లక్షలు మనోరంజన్ నోట్లు, ఒక కార్ స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకెళ్తే అదిలాబాద్ నివాసి మొహమ్మద్ బహుద్దీన్ గతంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ మోసాలకు పాల్పడినందుకు అతని విధుల నుంచి తొలగించారు. నిందితులు ఆండ్రిసన్ , కృష్ణ శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో టాక్సీ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. నకిలీ నోట్లు చలామణి చేస్తే మంచి కమిషన్ ఇస్తానని భాహుద్దీన్ ఆండ్రిసన్ చెప్పి అమాయక ప్రజలను గుర్తించి 1:3 రేషియో గా మనోరంజన్ నోట్లు చలామణి చేస్తుండగా ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ సి పి సుధీర్ బాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం ముళ్లపాడు క్రాస్ రోడ్ వద్ద కరెంటు స్తంభాన్ని కారు ఢీకొంది. ఘటనలో ఒక మహిళ మృతి చెందగా ఇద్దరు గాయాలపాలయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ప్రయాణికులు సెల్ఫ్ డ్రైవింగ్ మీద హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్నారు. క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

రాయదుర్గంలో రోడ్డు ప్రమాదం

- యువకుడి మృతి

రంగారెడ్డి రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కారు ప్రమాదం జరిగింది. ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. గచ్చిబౌలి కేర్ హాస్పిటల్ సమిపంలో కారు అదుపు తప్పి డివైడర్ ను ఢీకోంది. కారులో ఐదు మంది యువకులు వున్నారు. .శివరామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శివరామకృష్ణ మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. .

వృద్ధురాలి దారుణ హత్య

నంద్యాల నంద్యాల హౌసింగ్ బోర్డు కాలనీలో దారుణం జరిగింది. దాదాపు 50 సంవత్సరాలు వయసున్న గ్లాడిస్ అనే వృద్ధురాలు దారుణ హత్యకు గురయింది. శుక్రవారం ఉదయం పనిమనిషి ఇంటికి వెళ్లి ఎంతసేపు పిలిచినా పలక పోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చింది. వృద్ధురాలి తలపై తీవ్ర గాయాలను పోలీసులు గుర్తించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు వున్నారు. వివాహం అనంతరం ఉద్యోగం చేస్తూ హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. మృతురాలి భర్తఅనారోగ్యం దృష్ట్యా సంవత్సరం క్రితం మరణించాడు. ఇంట్లో ఒక్కతే నివాసం వృద్ధురాలు గ్లాడిస్ వుంటోంది. గురువారం రాత్రి 8 వరకు గ్లాడిస్ తో ఇంట్లో పనిమనిషి వుంది. ఉదయం ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానంతో పోలీసులకు పిర్యాదు చేసింది. టూ టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

కులగణన ప్రక్రియను ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించడం లేదు

- స్పష్టం చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కులగణనకు తాము వ్యతిరేకం కాదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఖీూా) స్పష్టం చేసింది. ఆర్ఎస్ఎస్ ప్రచార హెడ్ సునీల్ అంబేకర్ తాజాగా ఈ విషయంపై స్పష్టతనిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. " లేదు.అయితే కులగణన చేపట్టిన తరువాత ఆ డేటాను సమాజ హితానికి వినియోగించాలి. దీనిపై ఎలాంటి రాజకీయాలు ఉండకూడదు. కొందరు రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకునే ప్రమాదం ఉంది. ఎలాంటి వివక్ష, అసమానతలు లేని హిందూ సమాజంకోసం ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తుంది. సమాజాభివృద్ధి కాంక్షించేలా కులగణన చేపట్టాలి.అన్ని పార్టీలు సామరస్యపూర్వక వాతావరణంలో గణన చేపట్టాలి. ఈ ప్రక్రియ జరుగుతున్నప్పుడు ఐక్యత విచ్ఛిన్నం కాకూడదు. వివిధ కారణాల వల్ల సమాజంలోని అనేక వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యలో వెనబడ్డారు. ప్రభుత్వాలు వారిని ఆదుకోవడానికి చేపడుతున్న పనులకు ఆర్ఎస్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది" అని అంబేకర్ అన్నారు.కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్ష పార్టీలు కుల గణన డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కులగణనే ఎన్నికల అస్త్రంగా కాంగ్రెస్ వినియోగించుకుంది. వచ్చే లోక్ సభ ఎన్నికల నాటికి ప్రజలపై దీనినే ప్రధాన అస్త్రంగా కాంగ్రెస్ మార్చనుంది. కొన్నాళ్ల క్రితమే బిహార్ సర్కార్ కులగణన నివేదిక బయటపెట్టింది.

తెలంగాణలో కొత్త జగడం

హైదరాబాద్ : మైనార్టీ సభ కేంద్రంగా తెలంగాణలో కొత్త జగడం రాజుకుంది. వికారాబాద్ జిల్లా కేంద్రంగా తబ్లీగీ సభకు గ్రాండ్‌గా ప్లాన్ చేశారు ఆ సంస్థ ప్రతినిధులు. సభకు సర్కార్ నిధులు విడుదలను హిందూసంఘాలు, బీజేపీ శ్రేణులు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. మానవ సేవే మాధవ సేవ అనిచెప్పడమే సదస్సు ఉద్దేశమంటున్నారు తబ్లిగీ ప్రతినిధులు. అసలు నిధుల వివాదమేంటి? సభ ఉద్దేశమేంటి వివరాల్లోకి వెళ్తే..తబ్లీగీ జమాత్‌కి తెలంగాణ సర్కార్ నిధులు విడుదల చేయడంపై వివాదం రాజుకుంది. తబ్లిగీ సదస్సు కోసం తెలంగాణ ప్రభుత్వం 2, 45 , 93,847 రూపాయలు మంజూరు చేసింది. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ జారీ చేసిన జీవో-ఆర్‌టీ-123 ఆదేశాల మేరకు అధికారులు వివిధ శాఖల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిధులు విడుదల చేశారు. ఈ నిధులు కేటాయింపు కేంద్రంగా ఇప్పుడు వివాదం కొనసాగుతుంది.తబ్లీగీ జమాత్‌కి నిధులు విడుదల చేయడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి హిందూ సంఘాలు.. బీజేపీ శ్రేణులు. మత మార్పిడులకు పాల్పడే సంస్థకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడమేంటని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. సమావేశాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. సమావేశం రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నిధులు మంజూరు చేసిన సూత్రధారులు ఎవరో తేల్చాలని ట్వీట్ చేశారు బండి సంజయ్. తబ్లీగీ జమాత్‌కి సర్కార్ నిధులు మంజూరు చేయడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు వీహెచ్పీ. సమావేశాన్ని అడ్డుకుంటామని ఛాలెంజ్ చేస్తున్నారు.

భక్తుల రద్దీ

తిరువనంతపురం : శబరిమలలో భక్తుల రద్దీ పెరిగింది. అయ్యప్పను దర్శించుకుని ఇరుముళ్లను సమర్పించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. రద్దీని అదుపు చేయడంలో భాగంగా పోలీసులు ఎరుమేలి నుంచి వాహనాల ప్రవేశాన్ని నియంత్రించారు. శుక్రవారం నుండి డిసెంబర్ 25 వరకు వర్చువల్ క్యూ బుకింగ్‌లు పెరిగాయి. అన్ని రోజులలో 80,000 కంటే ఎక్కువగా ఉన్నాయి. దీన్ని బట్టి అయ్యప్ప కొండపై రద్దీ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.మండల పూజలో భాగంగా నిర్వహించే కీలకమైన తంకా అంకి ఆచారం 26న జరుగుతుండగా, మరుసటి రోజు మండల పూజ జరుగుతుంది. ఈ రెండు రోజుల బుకింగ్‌లు చాలా ఎక్కువగా ఉన్నాయి. దేశం నలుమూలల నుంచి అయ్యప్ప దర్శనం కోసం వచ్చే భక్తులతో శబరి గిరులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలోనే అయ్యప్పను దర్శించుకునే వారితో క్యూ లైన్లు కిలోమీటర్ల మేర పెరిగిపోతున్నాయి. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు 16 గంటలకు పైగా సమయం పడుతోందని భక్తులు అంటున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మార్గమధ్యలోనే వాహనాలను పోలీసులు గంటల తరబడి నిలిపివేస్తున్నారు. మరోవైపు భారీ క్యూలైన్ల కారణంగా వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భక్తులు తెలిపారు.ఇక క్రౌడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అస్తవ్యస్తంగా మారడంతో డిసెంబర్ 7 నుండి వారం రోజుల పాటు ఇలాంటి పొడవైన క్యూలు కనిపించాయి. కేరళ పోలీసులు, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు పరస్పరం నిందలు వేసుకున్నాయి. హైకోర్టు జోక్యంతో తొందరగా చర్యలు చేపట్టి, డిసెంబర్ 12 నాటికి పరిస్థితి అదుపులోకి వచ్చింది. ప్రస్తుతం రద్దీకి తగ్గట్టుగా అటు పోలీసులు, ఇటు ట్రావెన్ కోర్ బోర్డు ఏర్పాట్లు చేశాయి.

ఇటిఓ మోటార్స్‌కు విస్తరణకు ఎస్ఐడిబిఐ బ్యాంక్ 12.45 కోట్లు మంజూరు

హైదరాబాద్ : స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ూఎఆఃఎ) దిల్లీ మరియు హైదరాబాద్‌లలో 300 ఎలక్ట్రిక్ 3-వీలర్లను మోహరించడానికి ఇూ మోటార్స్‌కు ఐఎన్అర 12.45 కోట్లను మంజూరు చేసింది. అలాగే విస్తరణకు మద్దతుగా ఇవి ఛార్జింగ్ మౌలికసదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు ఇూ మోటార్స్ డైరెక్టర్ డాక్టర్ కార్తీక్ ూ. పొన్నపుల తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇూ మోటార్స్, ఆర్థిక సహాయంలో భాగంగా, 300 ఇ3చిబ హైదరాబాద్ మరియు ఢిల్లీలో విస్తరణకు మద్దతుగా ఇఎ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఇూ మోటార్స్‌కు ఆర్థిక సహాయం ూఎఆఃఎ మిషన్ 50ఐ-ఇఎ4ఇఆ ఆధ్వర్యంలో ఉంది, ప్రత్యక్ష మరియు పరోక్ష రుణం ద్వారా రెండు, మూడు మరియు నాలుగు చక్రాల వాహనాలను తీసుకోవడంతో సహా భారతదేశంలో ఇఎ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ఎలక్ట్రిక్ వాహనాల కోసం సరసమైన ఫైనాన్సింగ్‌కు ప్రాప్యతను అందించడం మరియు బ్యాటరీ మార్పిడితో సహా ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు వివరించారు.నిధులలో భాగంగా, ఇూ మోటార్స్ రాబోయే 3 నెలల్లో దిల్లీ మరియు హైదరాబాద్ నగరాల్లో మూడు వందల ఎలక్ట్రిక్ 3-వీలర్లను మోహరిస్తుంది. ఇూ మోటార్స్ ఇ3చి విస్తరణకు మద్దతుగా రెండు నగరాల్లో 180 ఛార్జింగ్ పాయింట్లను కూడా ఏర్పాటు చేస్తుంది.మిషన్ 50ఐ-ఇఎ4ఇఆ పథకం కింద ూఎఆఃఎ నుండి ఆర్థిక సహాయాన్ని పొందిన అతి కొద్ది మంది ఇఎ ప్లేయర్‌లలో ఇూ మోటార్స్ ఒకటి. మిషన్ 50ఐ-ఇఎ4ఇఆ పథకం కింద ూఎఆఃఎ నుండి ఆర్థిక సహాయాన్ని పొందిన అతి కొద్ది మంది ఇఎ ప్లేయర్‌లలో ఇూ మోటార్స్ ఒకటి. భారతదేశం యొక్క అతిపెద్ద ఎలక్ట్రిక్ మొబిలిటీ యాజ్ ఎ సర్వీస్ (ఇఓజీజీూ) కంపెనీ అయిన ఇూ మోటార్స్‌కు ఇది నిదర్శనం. ప్రస్తుతం, ఇూ మోటార్స్ ఢిల్లీ మెట్రో, నాగ్‌పూర్ మెట్రో, హైదరాబాద్ మెట్రో మరియు పూణే మెట్రో వంటి మెట్రో రైళ్లతో ప్రయాణీకుల మొదటి మరియు చివరి మైలు కనెక్టివిటీ కోసం భాగస్వామ్యం కలిగి ఉంది.

సమాజంలో ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగదారుల హక్కులతో పాటు బాధ్యతల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు : సమాజంలో ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగదారుల హక్కులతో పాటు బాధ్యతల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు.శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన అవగాహన సదస్సులో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగా హాజరైన అధికారులకు, విద్యార్థులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ వ్యాపారాలలో జరిగే లాభాలను మరియు మోసాలను కూడా విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు బిల్లు తప్పని సరిగా తీసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలని ఏదైనా వస్తువులో లోపం ఉంటే వినియోగదారుల కోర్టు ను ఆశ్రయించి ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని సూచించారు. సమాజంలో ప్రతి వినియోగదారుడు తన హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇక్కడ ఉన్న విద్యార్థులు అందరూ కూడ క్షేత్రస్థాయిలో వినియోగదారులకు వినియోగ హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల కేసులకు సంబంధించి వినియోగదారుడి కి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాన్నామని, అందుకు అనుగుణంగా వినియోగదారులు కూడా ఎదైనా వస్తువు తీసుకున్న తర్వాత వస్తువు లోపల ఎదైనా లోపము ఉన్నట్లైతే కాన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు వేయాలని, కేసు వేసే సమయంలో తప్పకుండా బిల్లులు సమర్పించాలని అలా సమర్పించిన వినియోగదారుల కేసు త్వరగా పరిష్కరించవచ్చున్నారు. వినియోగదారులు కేసు వేసిన 90 రోజులకు కోర్టు లో పరిష్కారం దొరుకుతుంది అన్నారు. కోర్టు కి రాలేని పక్షంలో ఆన్లైన్ లో ఈ ఫైలింగ్ చేసుకోవచ్చు అని తెలియచేశారు. మన హక్కులని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో వినియోగదారుల కోర్టు ద్వారా పరిష్కరించిన వివిధ కేసులు గురించి సమావేశంలో వివరించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

కమిషనర్ హరిత నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. నగరపాలక సంస్థ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను కమిషనర్ నిర్వహించారు. ఉద్యోగ సంఘం నాయకులు కమిషనర్ ను కలసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అప్కాస్ లో పనిచేస్తున్న వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, పాత అరియార్స్ మంజూరు చేయాలని నాయకులు కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. అలాగే కార్మికులకు యూనిఫాం, తదితరాలు ఇవ్వాలని కోరగా వెంటనే మంజూరు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్మికులకు ఇన్సూరెన్స్, ఐడెంటిటీ కార్డులు కూడా త్వరగా ఇస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, యూనియన్ నాయకులు తులసెంద్ర, మదన్ మోహన్, దొరస్వామి, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

నంద్యాల చాగలమర్రి గ్రామంలో కొత్త ఎస్సీ కాలనీ నందు ఆరోగ్యశ్రీ కింద కంటి చూపు సరిగా లేని వారికి పరీక్షలు నిర్వహించి వైయస్సార్ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి కళ్లద్దాలు ను కంటి చూపు సరిగా లేని వారికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కాలనీలో మొత్తం ఎంతమంది కంటిచూపు సరిగా లేని వారు ఉన్నారో గుర్తించి 11వ వార్డు మూడవ సచివాలయం ఏఎన్ఎం సిహెచ్ గార్లేట్ మరియు ఆశ వర్కర్ శాంతి కుమారి ఆధ్వర్యంలో పేషెంట్లకు కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగింది.

టీచర్‌గా మారిన కలెక్టర్...

ఏలూరు : ఆయనోక జిల్లా కలెక్టర్.. అయితే ఆయన అక్కడ పాఠాలు చెప్పే పంతులయ్యగా మారారు. ఏకంగా జిల్లా కలెక్టరే పాఠాలు చెబుతుంటే ఆ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పాఠాలు చెప్పడమే కాదు అవి ఎంతవరకు విద్యార్థులకు అర్థమయ్యేయో అనే విషయం ఆ విద్యార్థులను ప్రశ్నలు అడిగి మరి తెలుసుకున్నారు ఆ జిల్లా కలెక్టర్.. ఇప్పటికే వైవిధ్య భరితమైన అంశాలపై స్పందిస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు ఏలూరు జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్. జిల్లా యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పరిపాలనలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు వహిస్తూ అధికారులపై ప్రజలకు నమ్మకంతో పాటు ధైర్యాన్ని పెంచే విధంగా జిల్లాలో ఆయన పాలన సాగుతుంది.ఇప్పటికే అనేక మంది మన్ననలు పొందిన కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ తాజాగా ఓ స్కూల్లో టీచర్ గా మారి పాఠాలు చెప్పడంతో అందరూ ఆయనను అభినందిస్తున్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఏలూరులోని గానుగులపేటలోని వీరమాచినేని విమలాదేవి నగర పాలక ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు ఎలా పాఠాలు చెబుతున్నారో.. వారు వాటిని ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారో.. దగ్గరుండి పరిశీలించారు. అంతేకాదు ఏకంగా ఆయనే ఉపాధ్యాయుడిగా మారిపోయారు.. కొంచెం సేపు ఆ విద్యార్థులకు పాఠాలు బోధించారు. విన్న పాటలు ఎంతవరకు అర్థమయ్యాయో.. వాటిని వారు ఎలా గ్రహించారో తెలుసుకోవాలనుకున్నారు.. వెంటనే తాను చెప్పిన పాఠం నుంచి కొన్ని ప్రశ్నలు విద్యార్థులని అడిగారు.ఆ విద్యార్థులు కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు టక్కున సమాధానం చెప్పడంతో మురిసిపోయారు. విద్యార్థుల సైతం ఓ జిల్లా కలెక్టర్ తమకు గురువుగా మారి పాఠాలు చెప్పడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆయన చెప్పిన సంగతులన్నీ శ్రద్ధగా విని తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపార

సలార్ మూవీలో విషాదం

హైదరాబాద్ : యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ లేటెస్ట్ మూవీ సలార్ విడుదల రోజే విషాదం చోటుచేసుకుంది. థియేటర్ ఎదుట ఫ్లెక్సీ కడుతూ కరెంట్ షాక్ కు గురై ప్రభాస్ అభిమాని చనిపోయాడు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఈ ఘటన జరిగింది. టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన ప్రభాస్.. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటించిన మూవీ సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ నేడు విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో పలు థియేటర్ల వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ భారీ కటౌట్స్ పెట్టారు. కొన్ని చోట్ల భారీ లైట్లతో సెటింగ్ ఏర్పాటు చేసి డ్యాన్స్ తో దుమ్మురేపారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో రంగా సినీ కాంప్లెక్స్ ఎదుట ప్రభాస్ అభిమాని బాలరాజు ఫ్లెక్సీ కట్టే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ప్రభాస్ అభిమాని బాలరాజు (27) కరెంట్ షాక్ కు గురయ్యాడు. దాంతో అక్కడికక్కడే అతడు చనిపోయాడని స్నేహితులు చెబుతున్నారు.ప్రభాస్ సలార్ మూవీ విడుదల కావడంతో అనంతపురం తపోవనానికి చెందిన బాలరాజు, అతడి ఫ్రెండ్స్ ఫ్లెక్సీ తయారు చేయించారు. సలార్ రిలీజ్ డే కావడంతో రంగా సినీ కాంప్లెక్స్ ఎదుట ఓ ఇంటిపై ప్రభాస్ ఫ్లెక్సీ కడుతుండగా ఇనుప చువ్వలు కరెంట్ తీగలకు తాకడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. మరో యువకుడు గజేంద్రకు సైతం కాలిన గాయాలయ్యాయి. బాలరాజు మరికొందరు ఫ్రెండ్స్ కొంచెం దూరంగా ఉండటంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అనంతపురానికి చెందిన బాలరాజు కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో నివాసం ఉంటున్నాడు. చిరు వ్యాపారం చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడు బాలరాజుకు భార్య శిరీష, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రభాస్ పై వీరాభిమానంతో సలార్ పార్ట్ 1 మూవీ విడుదల సందర్భంగా ధర్మవరానికి వెళ్లి థియేటర్ ఎదుట ఫ్లెక్సీ కట్టే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న ధర్మవరం వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు.

కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కరెంట్ తీగలు కిందకు వేలాడటం వల్లే బాలరాజు చనిపోయాడని, అతడి బంధువులు ధర్నాకు దిగారు. బాలరాజు కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభాస్ ఫ్యాన్స్, మృతుడి బంధువులు డిమాండ్ చేశారు. పోలీసులు వారికి సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించివేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

రాజమండ్రిలో ప్రభాస్ అభిమానుల సందడి

రాజమండ్రి సలార్.. సలార్.. సలార్... కొద్ది రోజులుగా ఇండియా వ్యాప్తంగా మారుమ్రోగిపోతోన్న పేర్లలో ఇది ఒకటి. అంతలా రెబెల్ స్టార్ ప్రభాస్ నటించిన ఈ క్రేజీ యాక్షన్ సినిమా దేశం మొత్తం ప్రభావాన్ని చూపించే విధంగా విడుదలకు ముందు నుంచే దూసుకుపోతోంది. అలా భారీ హైప్‌తో ఈ చిత్రం తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ అదిరిపోయే స్పందన కూడా లభిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా సలార్ మూవీ సరికొత్త చరిత్రను సృష్టించింది. దీంతో అభిమానులు దియేటర్ల వద్ద సందడి చేస్తున్నారు.

తెలంగాణ గవర్నర్‌ను కలిసిన దుర్గ

హైదరాబాద్ : తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ను టీటీడీ ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గ హైదరాబాద్ రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసారు . కాత్రేనికోన మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కుండలేశ్వరస్వామి ఆలయ విశిష్టత , వైభవాన్ని వివరించి స్వామి వారి చరిత్ర పుస్తకాలను అందజేసారు . ఇటువంటి గొప్ప క్షేత్రాన్ని తాను సందర్శించి స్వామి వారి దర్శనం చేసుకుంటానని గవర్నర్ అన్నారు . ఈ సందర్భంగా ఎస్వీబీసీ ప్రచురించిన సంపూర్ణ సుందరాకాండ పారాయణం పుస్తకాలను , తిరుమల శ్రీవారి 2024 క్యాలెండర్లు, డైరీలను గవర్నర్ కు దుర్గ అందజేసారు

అన్న ప్రసాద పథకానికి విరాళం రూ 1.01.116

శ్రీశైలం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాములవాణి నిత్య అన్నదాన పథకానికి విరాళంగా హైదరాబాదుకు చెందిన వాసుదేవ్ రామ్ రూ 1,01,116 లు ఆలయ పర్యవేక్షకురాలు పి దేవికకు అందజేశారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనం, తరువాత లడ్డు ప్రసాదాలను అమ్మవారి జ్ఞాపికను హైదరాబాద్ వాసుదేవ రాముకు శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు దేవిక అందజేశారు

రెడ్ బుక్ పేరుతో భయపెడుతున్నారు

విజయవాడ : రెడ్ బుక్ పేరుతో సీఐడీ అధికరులను జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నారని .. ఆయనను అరెస్టు చేసేందుకు అవకాశం ఇవ్వాలని సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 41ఏ నోటీసులో ఉన్న నిబంధనలను నారా లోకేష్ ఉల్లంఘించారని సీఐడీ తెలిపింది. చంద్రబాబు కేసు దర్యాప్తు అధికారులను రెడ్‌బుక్ పేరుతో లోకేష్ బెదిరిస్తు?న్నారని సీఐడీ తెలిపింది. దర్యాప్తు అధికారులను జైలుకి పంపిస్తామన్న లోకేష్ ప్రకటనలపై సీఐడీ అభ్యంతరం వ్యక్తం చేసింది. రెడ్‌బుక్ పేరుతో చేస్తున్న ప్రకటనలు సీరియస్‌గా పరిగణలోకి తీసుకోవాలని నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలని కోరింది. సాక్ష్యాలు ఏమిటని అడిగితే.. పత్రికల క్లిప్పింగ్‌లను సీఐడీ తరపు లాయర్లు చూపించారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి నిర్ణయం తీసుకోలేదు. ఐఆర్‌ఆర్ కేసులో గతంలోనే లోకేష్‌కు 41ఏ కింద నోటీసులు ఇచ్చిన సీఐడీ...రెండు సార్లు విచారణ జరిపింది. ఐఆర్‌ఆర్ కేసులో లోకేష్ ను ఏ -14 గా సీఐడీ కేసు పెట్టింది. రాజకీయ కారణాలతో తప్పుడు కేసులు పెట్టిన... టీడీపీ కార్యకర్తల్ని వేధించిన అధికారులందరి పేర్లను రెడ్ బుక్‌లో రాసుకుంటున్నామని ప్రత్యేకంగా కక్ష సాధింపుల శాఖను తనే చూసుకుంటానని నారా లోకేష్ చెబుతూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలోకి వెళ్లిన తర్వాత టీడీపీ నేతలు , కార్యకర్తలపై వేల కొద్దీ కేసులు నమోదయ్యాయి. వైసీపీ నేతలు దాడులు చేసి తమ మీద కేసులు పెట్టారని టీడీపీ నేతలు ఆరోపిస్తూ వస్తున్నారు. చివరికి టీడీపీ ఆఫీసు మీద వైసీపీ కార్యకర్తలు దాడి చేసి ధ్వంసం చేస్తే కేసులు కూడా తమపైనే పెట్టారని అంటున్నారు. ఇలాంటి చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన అధికారులు ఎవర్నీ వదిలేది లేదని లోకేష్ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే రెడ్ బుక్‌లో ఎవరి పేర్లు ఉన్నాయో.. లోకేష్ చెప్పలేదు. ప్రత్యేకంగా ఫలానా అధికారి అని చెప్పలేదు. తప్పుడు కేసులు పెట్టిన వారిని మాత్రమే అని చెబుతున్నారు. అయినా పేపర్ క్లిప్పింగులు ఆధారంగా సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టుకు వెళ్లి.. నాన్ బెయిలబుల్ నోటీసులు జారీ చేయాలని కోరడం పై టీడీపీ నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఈ కేసులో నారా లోకేష్ గతంలోనే ముందస్తు బెయిల్ కోసం పటిషన్ దాఖలు చేశారు. కోర్టుకు అరెస్టు చేయబోమని సీఐడీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అరెస్టు కోసం విజ్ఞప్తి కావాలనుకంటే హైకోర్టుకే వెళ్లాల్సి ఉంటుందని.. కానీ ఏసీబీ కోర్టుకు అధికారం ఉందని గుర్తు చేస్తూ.. మళ్లీ దిగువ కోర్టుకు వెళ్లడం ఏమిటని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఐఆర్‌ఆర్ కేసులో అసలు రింగ్ రోడ్ లేదు.. భూసేకరణ లేదు.. అయినా లబ్ది కలిగిందని కేసులు పెట్టారని.. ఇలాంటి తప్పుడు కేసులో.. తమపై బురద చల్లేందుకు.. ఎన్నికల సన్నాహాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని నారా లోకేష్ ఆరోపిస్తున్నారు.

తిరుమలలో కొండంత భక్తులు

హైదరాబాద్ : తిరుమల కొండలు భక్తులతో కిటకిటలాడిపోతున్నాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తజనం పోటెత్తుతోంది. ఎటుచూసినా, ఎక్కడ చూసినా భక్తులే. కొండ పైనా-కిందా ఒకటే రద్దీ. రేపట్నుంచి వైకుంఠ ద్వార దర్శనం ఉండటంలో టోకెన్ల కోసం పోటెత్తుతున్నారు భక్తులు. వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం నిన్నటి నుంచే క్యూలైన్లలో పడిగాపులు పడుతున్నారు భక్తులు.అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో షెడ్యూల్ కంటే ముందే టోకెన్ల జారీ మొదలుపెట్టింది టీటీడీ. ముందు నిర్ణయించిన ప్రకారం ఈ మధ్యాహ్నం నుంచి టికెట్లు జారీ చేయాల్సి ఉండగా? భక్తుల రద్దీతో గత అర్ధరాత్రి నుంచే టోకెన్లు ఇస్తోంది. ఒక్క తిరుపతిలోనే 90కి పైగా కౌంటర్ల ద్వారా టికెట్లు ఇష్యూ చేస్తోంది టీటీడీ.ఇప్పటికే, రెండు లక్షల 25వేల టికెట్లు, మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేసింది టీటీడీ. ప్రస్తుతం 4లక్షల 24వేల టోకెన్లను ఆఫ్‌లైన్‌లో కౌంటర్ల ద్వారా ఇష్యూ చేస్తోంది. టోకెన్లు ఉన్నవారికి మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించనుండటంతో టికెట్ల కోసం పోటీపడుతున్నారు భక్తులుమరోవైపు, తిరుమల శ్రీవారి దర్శనానికి 16గంటలకు పైగా టైమ్ పడుతోంది. నిన్న ఒక్కరోజే సుమారు 60వేల మంది దర్శించుకోగా, ప్రస్తుతం అంతకుమించి భక్తులు దర్శనం వెయిట్ చేస్తున్నారు.

కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి ఉన్నాయి.ఇదిలా ఉంటే, అటు శ్రీశైలంలోనూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. రేపు వైకుంఠ ఏకాదశి. తర్వాత రెండు రోజులు వరుసగా సెలవులు. దీంతో శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా గర్భాలయ, సామూహిక అభిషేకాలు నిలిపివేస్తున్నట్లు.. అభిషేకాలకు ప్రత్యామ్నాయంగా రోజుకు నాలుగు విడతల్లో మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనానికి రేపటి నుంచి మూడురోజులపాటు నాలుగు విడతలుగా అనుమతించనున్నట్లు చెప్పారు. టికెట్లను దేవస్థానం వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. శ్రీశైలంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి..ఏకాదశి రోజు తెల్లవారుజామున స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, రావణ వాహన సేవ నిర్వహించనున్నారు. అనంతరం ఉత్సవమూర్తులకు ఆలయంలో పూజలు చేసి.. స్వామి వారి ఆలయ ముఖ మండప ఉత్తర ద్వారం గుండా తీసుకొచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు.

పేద ప్రజల మనిషి కాక వెంకటస్వామి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల పేద ప్రజల కోసం తన జీవితాంతం పరితపించిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొనియాడారు.. శుక్రవారం మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి 9వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో వెంకటస్వామి వర్ధంతి వేడుకలు నిర్వహించారు..

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఆనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి ఎదిగి పార్టీలో ఉన్నత స్థానం అయిన వర్కింగ్ కమిటీ సభ్యుని స్థాయి వరకు కేంద్ర మంత్రి పదవి వరకు వెళ్లిన నేత వెంకటస్వామి అని అన్నారు... కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వంలో ఏ పదవిలో ఉన్న పేద ప్రజల కోసం వెంకట్ స్వామి పరితపించిన వ్యక్తి వెంకటస్వామి అని అన్నారు..తెలంగాణ ఉద్యమ తొలి దశ లోనూ, మలిదశ పోరాటంలోనూ వెంకటస్వామి పాత్ర మరువలేనిదని కృష్ణారావు అన్నారు..

బలహీనంగా టీ కాంగ్రెస్ సోషల్ మీడియా

ఉంటే.. అబద్ధమే నిజమవుతుంది. సోషల్ మీడియా ప్రభావం రాజకీయాల్లో పెరిగిన తర్వాత ఎన్నో ఇలాంటివి జరిగాయి. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా తన సోషల్ మీడియాను బలోపేతం చేసుకోవాలి.

లోక్‌సభలో భద్రతా వైఫల్యంపై రాహుల్ గాంధీ విమర్శలు

తరబడి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మత్తులో పడిపోతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంటు నుంచి ప్రతిపక్షాలకు చెందిన దాదాపు 150 మంది ఎంపీలను బహిష్కరించడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలకు చెందిన నేతలు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాపై రాహుల్ గాంధీ అసహనం వ్యక్తం చేశారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగంపై మీడియా మాట్లాడటం లేదని కానీ సస్పెండైన ఎంపీలు పార్లమెంటు బయట చేసిన నిరసనను తాను వీడియో తీసినందుకు తనను ప్రశ్నిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటులోకి ఆగంతకులు ప్రవేశించి స్మోక్ దాడి చేయడంతో బీజేపీ ఎంపీలు పరుగులు తీశారని ఈ ఘటనలో భద్రతా ఉల్లంఘన అనే ప్రశ్న తలెత్తిందని అయితే అసలు వారు ఎందుకు నిరసన తెలపాల్సి వచ్చిందనే మరో ప్రశ్న కూడా ఈ సమయంలో ఉత్పన్నమైందని అందుకు దేశంలో రోజు రోజుకూ పెరిగిపోతున్న నిరుద్యోగమే కారణమని రాహుల్ గాంధీ తెలిపారు.ఇక తాను యువత మీద ఒక చిన్న సర్వే చేయించినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. నగరాల్లో ఉండే యువత ఒక రోజులో ఎన్ని గంటలు సోషల్ మీడియాలో గడుపుతున్నారు అనే దానిపై నిర్వహించిన సర్వేలో ఆసక్తికరమైన ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. 24 గంటల్లో యువత ఏడున్నర గంటల పాటు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో సమయం గడుపుతోందని ఆ విషయం తెలిసి తాను షాక్‌కు గురయ్యానని రాహుల్ గాంధీ చెప్పారు. దీనికి ప్రధాన కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ సర్కార్.. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్లే జరిగిందని పేర్కొన్నారు. దేశ యువతకు సెల్ ఫోన్లు చూసుకుంటూ కాలం గడిపే అవకాశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం తప్పేనని అందుకే నిరుద్యోగ యువత పార్లమెంటు హౌస్‌లోకి దూకుతున్నారని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఇక దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం గురించి మాట్లాడుతుంటే ప్రతిపక్షాలకు చెందిన 150 మందిని పార్లమెంటు నుంచి బయటకు గెంటేశారని ఇది ఏదో ఒక వ్యక్తికి జరిగింది కాదని, దేశంలోని 60 శాతం ప్రజల గొంతుక అని రాహుల్ గాంధీ తెలిపారు.

బీ అలెర్ట్

ఒక్కరోజే 1245 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా తొమ్మిది మందికి పాజిటివ్‌గా తేలింది. అయితే హైదరాబాద్‌లో ఎనిమిది మందికి కరోనా పాజిటివ్‌గా తేలగా రంగారెడ్డిలో ఒకరికి కోవిడ్ సోకింది. నిలోఫర్ ఆస్పత్రిలో రెండు నెలల చిన్నారికి కరోనా నిర్ధారణ కాగా వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కరోనా బులిటెన్ విడుదల చేసింది. కరోనా కేసుల వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఇప్పటికే కరోనా బాధితులకు చికిత్స కోసం ఆయా ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. కరోనా కొత్త వేరియంట్ జెన్-1 వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ప్రజలంతా కరోనా నిబంధనలు పాటించాలని వైద్యారోగ్య శాఖ సూచిస్తోంది. ఆందోళన పడకుండా అప్రమత్తంగా ఉంటే కరోనాను సులభంగా ఎదుర్కోవచ్చు అని సూచిస్తున్నారు. మాస్కులు, శానిటైజేషన్ లాంటి కరోనా నిబంధనలు పాటించాలని సూచించింది.

కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాప్తిపై జగన్ సమీక్ష

ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. అవసరమైన మందులు సైతం ఉన్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్ ఫ్రాను సిద్ధం చేస్తున్నాం. పీఎస్ఏ ప్లాంట్లు సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, డి - టైప్ సిలిండర్లు, 56,741 ఆక్సిజన్ బెడ్లు సిద్ధంగా ఉన్నాయి.' అని సీఎం జగన్ కు అధికారులు వివరించారు.

సీఎం జగన్ కీలక ఆదేశాలు

కరోనా న్యూ వేరియంట్ పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు. 'ఈ వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమని వైద్యులు చెబుతున్నారు. అయినా, ముందస్తు చర్యలపై దృష్టి పెట్టాలి. గ్రామ, వార్డు సచివాలయాలు, విలేజ్ క్లినిక్ వ్యవస్థలను అలర్ట్ చేయాలి. కొత్త వేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై విలేజ్ క్లినిక్స్ సిబ్బందికి అవగాహన కల్పించాలి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలి.' అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

ఏపీలో కొత్త కరోనా కేసులు

ఏపీలోనూ తాజాగా 3 కరోనా కేసులు వెలుగుచూశాయి. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో తొలి కొవిడ్ కేసు నమోదైంది. 85 ఏళ్ల వృద్ధురాలికి కొవిడ్ సోకినట్లు సమాచారం. అప్రమత్తమైన వైద్యాధికారులు శాంపిల్ ను జీనోమ్ సీక్వెన్స్ ల్యాబ్ కు పంపించారు. ఏలూరులోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ వైద్యునికి సైతం కొవిడ్ పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. వేరియంట్ నిర్ధారణ కోసం శ్వాబ్ ను హైదరాబాద్ జినోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్ కు పంపారు. అయితే, ఆందోళన చెందాల్సిన పని లేదని పాజిటివ్ వచ్చిన వ్యక్తికి ఎలాంటి లక్షణాలు లేవని డీఎం అండ్ హెచ్ఓ తెలిపారు. పాజిటివ్ వ్యక్తి వేరే ఇతర రాష్ట్రాలకు ఎక్కడా ప్రయాణం చేయలేదని స్పష్టం చేశారు. అటు, తెలంగాణలోనూ కొత్తగా 6 కేసులు నమోదు కాగా, హైదరాబాద్ లో 4, మెదక్ లో 1, రంగారెడ్డిలో ఒక కరోనా కేసులు వెలుగుచూశాయి. ఇప్పటివరకూ 20 కేసులు నమోదయ్యాయి. ఒక్క హైదరాబాద్ లోనే 16 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఒకరు రికవరీ అయ్యారు. ఇప్పటివరకూ 925 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల అధికారులు అప్రమత్తమయ్యారు.

శ్వేతపత్రం వర్సెస్ స్వేదపత్రం

చూపించాలని ప్రయత్నం చేస్తున్నారని, దానిని ఎట్టి పరిస్థితిలోనూ సహించబోమని తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.ఈ మేరకు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసిన ఆయన పగలూ రాత్రి తేడా లేకుండా రెక్కల కష్టంతో చెమటోడ్చి నిర్మించిన తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించం అంటూ వెల్లడించారు. విఫల రాష్ట్రంగా చూపించాలని ప్రయత్నిస్తే భరించం అని తేల్చి చెప్పారు. అగ్రగామి రాష్ట్రాన్ని అవమానిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోం అని స్పష్టం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అందుకే గణాంకాలతో సహా వాస్తవ తెలంగాణ ముఖచిత్రాన్ని వివరించేందుకు అప్పులు కాదు తెలంగాణ రాష్ట్రానికి సృష్టించిన సంపదను ఆవిష్కరించేందుకు తెలంగాణ భవన్ వేదికగా డిసెంబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు అంటే రేపు చెమటోడ్చి సాగించిన తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై "స్వేద పత్రం" పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణ అంటుంటే మరొక బీఆర్ఎస్ పదేళ్ల తమ పాలనలో సాగించింది ప్రగతి తెలంగాణ అని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటివరకు రాష్ట్రం పరిస్థితిని, ఆర్థిక దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కోణంలో చూపిస్తే, తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని, సృష్టించిన సంపదను మరో కోణంలో చూపించే ప్రయత్నం చేస్తుంది బీఆర్ఎస్. అధికార ప్రభుత్వానికి దీటుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వేద పత్రాన్ని వెల్లడించనుంది బీఆర్ఎస్.

కొత్త క్రిమినల్ చట్టాల అమలుతో

నవయుగం మొదలు

భారతదేశం యొక్క నిబద్ధతకు ఇవి నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ బిల్లులు మన సమాజంలోని పేద అట్టడుగు బలహీన వర్గాలకు మెరుగైన రక్షణను అందిస్తాయని, దేశం యొక్క శాంతియుత ప్రయాణం వైపు పురోగమనానికి ఉపయోగపడతాయని తెలిపారు. దేశద్రోహం పై రాజ్యాంగంలోని కాలం చెల్లిన సెక్షన్లకు భారతదేశం వీడ్కోలు పలుకుతుందని ప్రధాని మోడీ. ఇదిలా వుండగా నిన్న పార్లమెంటు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధీనియం అనే 3 శిక్షా స్మృతులను ఆమోదించింది. ఈ బిల్లులు 1860 భారతీయ శిక్షా స్మృతి, 1898 క్రిమినల్ ప్రొసిజర్ స్మృతి, 1872 భారతీయ సాక్ష్యాధారాల చట్టం స్థానంలో చట్టాలుగా అమలవుతాయి. ఈ మూడు బిల్లులు చట్టాలుగా ఈ ఏడాది చివరి నాటికే అమలులోకి రానున్నాయి. ఈ బిల్లులు చట్ట రూపం దాల్చితే ఎఫ్ఐఆర్ నుండి చివరకు తీర్పు వరకు అన్నీ ఆన్ లైన్ అవుతాయి.

హైకోర్టులో భారీ ఊరట

గజ్వేల్ నుంచి 2018లో కేసీఆర్ ఎన్నిక కావడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. 2018 ఎన్నికల కాలపరిమితి ముగిసిందని దీనిపై ఇప్పుడు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేసినా ఫలితం ఉండదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీంతో పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం

రోజులపాటు అంటే డిసెంబర్ 23 వరకు ఆమె ఇక్కడే ఉండనున్నారు. డిసెంబర్ 23న ఢిల్లీ బయల్దేరి వెళ్లనున్నారు. కాగా, శీతకాల విడదికి హైదరాబాద్ నగరానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రంలో జరిగిన పలు కార్యక్రమల్లో పాల్గొన్నారు.

ఏపీ పాలిటిక్స్‌లో మరో మలుపు

పార్టీని ప్రకటించడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాజకీయాల్లో మార్పు తీసుకురావటమే లక్ష్యంగా జై భారత్ నేషనల్ పార్టీని స్థాపిస్తున్నట్టు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా తీసుకురావటమే లక్ష్యంగా జై భారత్ నేషనల్ పార్టీ పని చేస్తుందని స్పష్టం చేశారు. అవినీతికి ఏమాత్రం తావులేకుండా విలువలతో కూడినా రాజకీయాన్ని పరిచయం చేసేందుకు తాను పార్టీ పెడుతున్నట్టు లక్ష్మీనారాయణ చెప్పుకొచ్చారు.రాజకీయాల అంటే మోసం కాదు. గత ఎన్నికల్లో పోటీ తర్వాత మరింత స్ఫూర్తితో పనిచేశా. అన్ని వర్గాల్ని కలిసి అందరి అభిప్రాయాలు తీసుకున్నా. ప్రత్యేక హోదా రానందువల్లే రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది. అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక హోదా సాదనలో విఫలం అయ్యాయి. ప్రత్యేక హోదా తీసుకొచ్చేందుకు పుట్టిందే జై భారత్ నేషనల్ పార్టీ. శాంతి భద్రతలు, మానవ హక్కులు కల్పించేందుకు పుట్టిందే జై భారత్ నేషనల్ పార్టీ. వీళ్లు తిన్నారని వాళ్లు, వాళ్లు తిన్నారని వీళ్లు విమర్శించుకుంటున్నారు. ఎవరూ అవినీతికి పాల్పడేందుకు వీల్లేని వ్యవస్థను తీసుకొచ్చేందుకు పుట్టిందే జై భారత్ నేషనల్ పార్టీ. అభివృద్ధితో అవసరాలు తీర్చేందుకు, బానిసత్వాన్ని రూపుమార్చేందుకు పుట్టిందే జై భారత్ నేషనల్ పార్టీ. యువతరానికి అద్భుత ఉపాధి కల్పించడానికి ప్రజల నుంచి పుట్టిన పార్టీ జై భారత్ నేషనల్ పార్టీ. అంటూ వీవీ లక్ష్మీనారాయణ ఉద్వేగంగా ప్రసంగించారు. మరోవైపు శుక్రవారం రోజునే ప్రముఖ సినీ నిర్మాత సత్యారెడ్డి కొత్త పార్టీని ప్రకటించారు. "తెలుగు సేన పార్టీ" పేరుతో సత్యారెడ్డి కొత్త పార్టీని స్థాపించటం గమనార్హం. అయితే ఆయన పార్టీని ప్రకటించిన కొన్ని గంటల్లోనే లక్ష్మీనారాయణ కొత్త పార్టీని ప్రకటించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే వచ్చే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేస్తానని లక్ష్మీనారాయణ పలు వేదికలపై బహిరంగంగా ప్రకటిస్తూ వచ్చారు. అయితే ఏ పార్టీ నుంచి అన్నది మాత్రం చెప్పలేదు. మళ్లీ జనసేన పార్టీలో చేరి పోటీ చేస్తారని అంతా భావించినా చివరికి ఆయనే సొంతంగా పార్టీ పెట్టి పోటీ చేయబోతుండటం రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెరతీసింది. గతేడాదే పార్టీ పేరును లక్ష్మీనారాయణ ఎన్నికల సంఘం వద్ద జై భారత్ నేషనల్ పార్టీని లక్ష్మీనారాయణ రిజిస్ట్రేషన్ చేయించినట్లు సమాచారం. పార్టీ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లన్ని సైలెంటుగా చేసుకుని శుక్రవారం ప్రకటించారు

వాహన దారులకు గుడ్ న్యూస్

10వ తేదీ వరకు అందుబాటులో ఉండనుంది. ఏ ఏ వాహనాలకు ఎంతెంత డిస్కౌంట్ ప్రకటించారన్న పూర్తి వివరాల్లోకి వెళ్తే

ఏఏ వాహనాలకు ఎంతెంత డిస్కౌంట్

- ఈనెల 26 నుంచి జనవరి 10 వరకు చలాన్లు డిస్కౌంట్‌తో కట్టే అవకాశం
- ఆర్టీసీ బస్సులు, తోపుడు బండ్ల వారికి 90 శాతం డిస్కౌంట్
- ద్విచక్రవాహనాల చలాన్లకు 80 శాతం డిస్కౌంట్
- ఫోర్ వీలర్స్, ఆటోలకు 60 శాతం డిస్కౌంట్
- లారీలతో పాటు ఇతర హెవీ వెహికిల్స్‌కు 50 శాతం డిస్కౌంట్

ఈ పెండింగ్ చలాన్లను ఆన్‌లైన్‌తో పాటు మీసేవా సెంటర్లలలో డిస్కౌంట్‌తో కట్టే అవకాశాన్ని కల్పించారు పోలీసులు. 2022లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 300 కోట్ల చలాన్లు వసూలు కాగా మళ్లీ ఆ తర్వాత జనరేట్ అయిన చలాన్లు మాత్రం కట్టలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా చలానాలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. పెండింగ్ చలానాలపై భారీ ఎత్తున డిస్కౌంట్లు ప్రకటించటంతో వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్లియర్ చేసుకోవాలని పోలీసులు చెప్తున్నారు. గతేడాది కూడా రాయితీ ప్రకటించిన ప్రభుత్వం ద్విచక్రవాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై 75 శాతం డిస్కౌంట్ ఇవ్వగా మిగిలిన వాటికి మాత్రం 50 శాతం డిస్కౌంట్ ఇచ్చింది. ఈ సువర్ణావకాశాన్ని వాహనదారులు కూడా గట్టిగానే వినియోగించుకున్నారు. కేవలం 45 రోజుల వ్యవధిలోనే ఏకంగా రూ.300 కోట్ల వరకు పెండింగ్ చలాన్లు వసూలయ్యాయంటే ఎంత రెస్పాన్స్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. సుమారు 65 శాతం చలానాలు చెల్లించినట్టు పోలీసు శాఖ వెల్లడించింది. మళ్లీ ఆ తర్వాత పెండింగ్ చలానాలు పెరిగిపోయాయి. దీంతో మరోసారి రాయితీ ప్రకటించింది ప్రభుత్వం.

క్రైమ్ తగ్గింది... దోపిడి తగ్గింది

హైదరాబాద్ : ఇయర్ ఎండింగ్ క్రైమ్ రివ్యూపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయి 10 ఏళ్ళు పూర్తి అయింది. ఈ ఏడాది 24, 821 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే హైదరాబాద్ క్రైమ్ రేట్ 2 శాతం పెరిగింది. 9 శాతం దోపిడీలు పెరిగాయి. మహిళలపై 12 శాతం నేరాలు పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే చిన్నారులపై 12 శాతం నేరాలు తగ్గాయి. వివిధ కేసులో జరిగిన నష్టం విలువ రూ.38 కోట్లు, పోగొట్టుకున్న సొత్తులో 75 శాతం రికవరీ చేయడం జరిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది హత్యలు 79, రేప్ కేసులు 403, కిడ్నాప్‌లు 242, చీటింగ్ కేసులు 4909 నమోదు అయ్యాయి.ఇక రోడ్డు ప్రమాదాలు 2637, హత్యాయత్నాలు 262, చోరీలు 91 ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు అయ్యాయి. ఈ ఏడాది 63 శాతం నేరస్తులకు శిక్షలు విధించడం జరిగింది. 13 కేసులో 13 మందికి కోర్టులు జీవిత ఖైదీ శిక్షలు విధించాయి. 4465 మంది నేరస్తులకు శిక్షలు పడ్డాయి. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది 19 శాతం పెరిగిన అత్యాచారం కేసులు పెరిగాయి. మత్తు పదార్థాలు వాడిన 740 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసులో 13 మంది విదేశీయులు పట్టుబడ్డారు. తెలంగాణా రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినపడకూడదు. హైదరాబాద్ లో ఎక్కడ ఉన్నా వెతికి వెతికి అరెస్ట్ చేస్తాం. డ్రగ్స్ సప్లై , డిమాండ్ పై ఫోకస్ పోలీస్ యంత్రంగం దృష్టి సారించింది. గల్లీలో గంజాయిపై కూడా నిఘా పెరిగింది. డ్రగ్స్ ను పట్టుకునేందుకు రెండు స్నిపర్ డాగ్స్‌కు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామని సీపీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వివరించారు.సైబర్ నేరాల విషయాని కొస్తే గత ఏడాది తో పోలిస్తే ఈఏడాది 11 శాతం సైబర్ నేరాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ ల ద్వారా రూ. 401 కోట్లు మోసాలు జరిగినట్లు తెలిపారు. మల్టిలెవల్ మార్కెటింగ్‌లో రూ. 152 కోట్లు మోసాలు జరిగాయన్నారు. ఆర్థిక నేరాల్లో రూ.10 వేల కోట్లు కు పైగా మోసం జరిగినట్లు తెలిపారు. ల్యాండ్ స్కామ్ లల్లో 245 మందిని అరెస్ట్ చేశామన్నారు. సైబర్ క్రైమ్స్ నేరాలకు పాల్పడిన వారిలో 650 మందిని అరెస్ట్ చేసి కటకటాల పాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒంటి గంట లోపు ముగించాలి నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి ఒంటి గంట లోపు ముగించాలని సూచించారు. నిబంధనలను అధిగమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరో తీవ్రంగా కృషి చేస్తోందని, సరఫరా చేసే వాళ్లు ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకుంటామన్నారు. మహిళలపై పెరిగిన నేరాలు 2022తో పోలిస్తే, ఈ ఏడాది 2 శాతం నేరాలు పెరిగాయి. స్థిరాస్తి నేరాలు కూడా అంతకు మించి నమోదయ్యాయి. ఈ ఏడాది హత్యలు తగ్గి, స్థిరాస్తి సంబంధిత నేరాలు 3 శాతం పెరిగినట్లు శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ ఏడాది అన్ని పండుగలు, ర్యాలీలను ప్రశాంతంగా నిర్వహించామన్న ఆయన, అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మహిళలపై నేరాలు 12 శాతం పెరిగాయి. మహిళలపై 2022లో 343 అత్యాచార కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 403కు చేరిందన్నారు. అంటే 60కేసులు ఎక్కువ రికార్డయ్యాయి. సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు పెరిగడంతో...వాటిని అంతేవేగంతో పరిష్కరిస్తున్నారు పోలీసులు.ఈ ఏడాది 9 శాతం దోపిడీలు పెరిగితే, పోక్సో కేసులు 12 శాతం తగ్గాయి. ఆర్థిక నేరాలు 2022లో 292 కేసులు నమోదైతే, 2023లో ఆ కేసుల సంఖ్య 344కి చేరింది. సైబర్ నేరాలు ఊహించని విధంగా 11 శాతం పెరిగాయి. 2022లో సైబర్ నేరాల్లో రూ.82 కోట్లు ప్రజలు మోసపోయారు. 51 కోట్లు అధికంగా దోచేశారు సైబర్ నేరగాళ్లు. అంటే రూ.133 కోట్లు కాజేశారు సైబర్ కేటుగాళ్లు. దేశంలో మొదటిసారిగా సైబర్ క్రైమ్ వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు. సైబర్ సెక్యూరిటీపై నిపుణులను పిలిచి అవగాహన కల్పించారు. ఈ ఏడాది 79 హత్యలు, 403 రేప్ కేసులు, 242 కిడ్నాప్‌లు, 4,909 చీటింగ్ కేసులు నమోదయ్యాయి. 2వేల 637 రోడ్డు ప్రమాదాలు, 262 హత్యాయత్నాలు, 91 దొంగతనాలు జరిగాయి. నగర ప్రజలు పోగొట్టుకున్న సొత్తులో 75 శాతం రికవరీ చేశారు పోలీసులు. ఏడాది కాలంలో 63 శాతం నేరస్థులకు శిక్షలు పడితే...అందులో 13 మందికి జీవిత ఖైదు పడింది. వివిధ కేసుల్లో జరిగిన నష్టం విలువ రూ.38 కోట్లుగా రికార్డయింది. ఇప్పటికే రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరా ముఠాల కార్యకలాపాలను సహించేది లేదని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. పబ్స్, రెస్టారెంట్లు, ఫామ్‌హౌస్ యజమానులు...డ్రగ్స్ వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలు సరఫరాను బంద్ చేయాలని, డ్రగ్స్ ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ మూలాలుంటే సహించేది లేదని, దీనిపై సినీ రంగానికి చెందిన పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఉల్లంఘించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

సమస్యల పరిష్కారంకై రాస్తారోకో...

చాగలమర్రి అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడికార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి జాతీయ రహదారి పిఎస్ డాబా మలుపు వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ తిరిగి అంబేద్కర్ సర్కిల్ కుచేరుకుని నిరసన తెలుపుతూ రోడ్డుపై బైటాయించారు. అనంతరం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ మాట్లాడుతూభారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేరు ప్రఖ్యాతలు పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో అంగన్వాడీలసమస్యలుపరిష్కరించకపోవడంవిడ్డూరంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలే అమ్మ ఒడిగా భావించే లక్షలాదిమందికి పైగా మాత శిశువులకు పౌష్టికాహారం అందిస్తూ, పోషణ బాధ్యతలతో పాటు ప్రసవ సమయం వరకు, చిన్నారులకు 5సంవత్సరాలు వచ్చేంతవరకు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటున్న మాకు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలను ఇస్తూ కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా గగ్గోలు పెడుతున్నస్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పది రోజులుగా మహిళలు రోడ్డెక్కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే, ఉద్యమాలను అణచివేసేందుకు నియంతృత్వ ధోరణితో అధికారాన్నిఉపయోగించుకుని సచివాలయ సిబ్బందితో అంగన్వాడి కేంద్రాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మొబైల్ ఫోన్లు ఇచ్చినప్పటికీ పనిచేయకపోగా సొంత ఫోన్లో ద్వారా విధులు నిర్వహిస్తున్నామన్నారు. అధికారులతో, పోలీసుల ఒత్తిడితో సమ్మె విరమింప చేయడానికి ప్రయత్నిస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. రాస్తారోకోలో ఏఐటీయూసీ నాయకురాలు వహీదా, హసా నమ్మ, సుజాత, ఇందుమతి, గుర్రమ్మ,జ్యోతి, మేరీ, రహమత్, సిఐటియు నాయకురాలు సంజమ్మ,నాగమణి, పద్మావతి, రెహనా, మాబుచాన్ ,వివిధ గ్రామాలఅంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

జాతీయ గణిత దినోత్సవం

NATIONAL
MATHEMATICS DAY
22 DECEMBER

సంఖ్య శాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదినం. నాడు స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయడమే కాకుండా 125వజయంతి సందర్భంగా 2012 జాతీయ గణిత శాస్త్ర సంవత్సరముగా ప్రకటించింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల నందు గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థి,విద్యార్థినిలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణిత అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది. గణితశాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగాలలోనూ ముందంజవెయ్యలేదు. దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో,ఎక్కడ ఏ పరిశోధనలకు గణితం ప్రాతినిధ్యం వహిస్తున్నది. గణితం కృత్రిమ మేద ఆర్టిఫిషల్ఇంటెలిజెన్స్, బిగ్ డేటా,మిషన్ లెర్నింగ్, సైబర్ భద్రత,వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు సమస్య పరిష్కారానికి గణితం ప్రధానం. గణితములో సమస్యలను అధిగమించి, పరిష్కరించి, అన్నిసాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు, శాస్త్రజ్ఞులు తేవటం, జరుగుతుంది. గణితం ప్రతి అంశం లేదా రూపం ప్రతిరోజు మన జీవితాలను ప్రభావితం చేస్తుంది. ప్రజలు పనిచేసే రంగాలలో అది వైద్యం,వాతావరణ శాస్త్రం, లేదా క్రిప్టోగ్రఫీ దాని ప్రభావాన్ని చూస్తాము. అంతరిక్షంలో జీవం యొక్క సంభావ్యతను నిర్ణయించడానికి, దీనిని ఉపయోగిస్తారు. గణాంక శాస్త్రవేత్తలు జనాభా దొరనులను అంచనావేయడానికి,సమాచారం (డేటా) పై ఆధారపడతారు. ఒక సంస్థ బాగా పని చేస్తుందో లేదా నష్టాలను తెలుసుకోవడానికి, అకౌంటెంట్లు దీనిని ఉపయోగిస్తారు. గణితం లేకపోతే ప్రపంచం పురోగతి సాధించలేదు.

అని పలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల : తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ నిజగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఆయనకుపుష్ప గుచ్ఛం శుభాకాంక్షలు తెలిపారు...మాజీ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయం లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విశేష కృషి చేసిన వ్యక్తి ఆని, రాజకీయంగా మా కుటుంబంతో చాలా సన్నిహితఅనుబంధం ఉండడం వలన వారిని మంత్రి అయిన సందర్భంగా కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి లో వారి సహకారం ఉండాలని కోరగా అందుకు సానుకూలంగా మంత్రి స్పందించారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

డాక్టర్ రవి కృష్ణకు జాతీయ ఐఎంఏ

ఉత్తమ రాష్ట్ర అధ్యక్ష పురస్కారం

విజయవాడ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఈ సంవత్సరంలో డాక్టర్ జి.రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఏ సభ్యులుగా చేర్చుకోవడం తద్వారా మొత్తం రాష్ట్ర ఐఎంఎ సభ్యుల సంఖ్య ఇరవై వేలు దాటేలా చేసినందుకు, కొత్తగా ఆరు నూతన శాఖలు ప్రారంభించడంలో, పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినందుకు,ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధవైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా జాతీయ ఐఎంఏ "ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం" ఢిల్లీలో ఐఎంఏ జాతీయ అధ్యక్షులుడాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ ప్రకటించారు.ఈనెల 27వ తేదీ తిరువనంతపురంలో నిర్వహించనున్న 98 వ జాతీయ ఐఎంఏ సదస్సులో ఈ పురస్కారాన్నిఇవ్వనున్నారు.డాక్టర్ రవి కృష్ణ కు పురస్కారం ప్రకటించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎంఏ నాయకులు, సభ్యులు హర్షం ప్రకటించారు.

ప్రభాస్ మూవీ సలార్ విడుదల

– ప్రశంసలతో ముంచెత్తిన నెటిజన్లు


HOMBALE FILMS
FROM THE MAKERS OF K.G.F
RECORD BREAKING BLOCKBUSTER
PRABHAS IN AND AS
SALAAR
PART 1 – CEASEFIRE
VIJAY KIRAGANDUR
PRASHANTH NEEL
IN CINEMAS NOW

ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సలార్ చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. కేజీయఫ్ 2 లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన చిత్రం కావడంతో మొదటి నుంచే భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన రెండు ట్రైలర్‌లతో మరింత హైప్ క్రియేట్ చేశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తెల్లవారుజామునే షోలు పడ్డాయి. సినిమా చూసిన అభిమానులు, ప్రేక్షకులు సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాహుబలి తర్వాత ప్రభాస్‌కు సరైన హిట్ పడలేదు. ఆయనతోపాటు ప్రేక్షకులు, అభిమానులు ఈ చిత్రం మీదే నమ్మకం పెట్టుకున్నారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ చిత్రం గురించి సోషల్ మీడియా వేదికగా చర్చించారు.

సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్)లో సలార్ చిత్రానికి పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. సినిమా బ్లాక్ బస్టర్ అని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ప్రభాస్ నటన అద్భుతమని, నట విశ్వరూపాన్ని చూపించాడని ట్వీట్స్ చేస్తున్నారు. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటన కూడా అదిరిపోయిందని అంటున్నారు. ప్రశాంత్ టేకింగ్‌పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. ఫస్టాఫ్ సూపర్ అని, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాకు ఎసెట్ అని పేర్కొన్నారు. బ్లాక్ బస్టర్‌తో ఈ ఏడాది ముగించారని కామెంట్ చేస్తున్నారు. కొందమంది వీక్షకులు యావరేజ్ సినిమా అని రాసుకొచ్చారు. సినిమా స్పెక్టాక్యూలర్ అని ఓ క్రిటిక్ రాసుకొచ్చారు. సెకెండాఫ్ ఎమోషన్, యాక్షన్ అదిరిపోయిందని, ప్రభాస్ మాస్ మానియా చూపించారని అంటున్నారు.

బాహుబలి తరవాత మరో హిట్


HOMBALE FILMS
FROM THE MAKERS OF K.G.F
PRATHIKADALO (TELUGU)
PRATHIKATHEYA (KANNADA)
QISSONMEIN (HINDI)
PALA KADHAIYIL (TAMIL)
PRATHIKARAMO (MALAYALAM)
LYRICAL VIDEO OUT NOW
SALAAR
PRABHAS
VIJAY KIRAGANDUR
PRASHANTH NEEL
DEC 22
Hombale

సలార్ చిత్రంతో టాలీవుడ్ స్టార్ నటుడు ప్రభాస్ సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 'బాహుబలి' ఫ్రాంఛైజీ తర్వాత ప్రభాస్ నుంచి ఆశించిన స్థాయిలో సినిమాలు రాలేదు. దీంతో చాలా కాలంగా ప్రభాస్ అభిమానులు హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన సలార్ చిత్రం సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. దీంతో డార్లింగ్ అభిమానుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. ఈ సినిమాను చూసేందుకు థియేటర్ల వద్దకు ఫ్యాన్స్ క్యూ కట్టారు. సినిమా థియేటర్స్ వద్ద టపాసులు పేల్చి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు చోట్ల ప్రభాస్ భారీ కటౌట్స్ ఏర్పాటు చేసి పాలాభిషేకాలు చేసారు. డ్యాన్స్‌లు, డప్పు చప్పుళ్లతో హోరెత్తించారు. కొన్ని చోట్ల థియేటర్స్ ముందు ప్రభాస్ పోస్టర్లు పెట్టి కొబ్బరికాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ హిట్టందించిన ప్రశాంత్ నీల్‌ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటించాడు.

సలార్ బ్లాక్ బస్టర్.. ప్రభాస్ అదుర్స్

– తొలిరోజే చూసి యంగ్‌హీరోల కామెంట్స్

HOMBALE FILMS
FROM THE MAKERS OF K.G.F
1 DAY TO GO
PRABHAS
SALAAR
DEC 22
IMAX

సెలబ్రెటీలు కూడా సలార్ సినిమాను తొలిరోజే చూసి థ్రిల్ అవుతున్నారు. టాలీవుడ్ యంగ్ హీరోలు నిఖిల్, నవీన్ పోలిశెట్టి అయితే సినిమా చూసి రివ్యూలు కూడా పెట్టేశారు. ఇప్పుడే సలార్ సినిమా చూశా. మాన్‌స్టర్ బ్లాక్‌బస్టర్ అంతే.. ప్రభాస్ ఒక అద్భుతం. అతను స్క్రీన్‌పై ఉన్నంతసేపు గూస్‌బంప్స్ వచ్చేస్తాయంటూ నిఖిల్ సిద్దార్థ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా రివ్యూ ఇచ్చాడు. ఇంత అద్భుతమైన చిత్రాన్ని అందించినందుకు డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హోంబలే ఫిలింస్‌కు కంగ్రాట్స్ చెప్పారు. అలాగే బ్లాక్‌బస్టర్ సలార్ మూవీని తప్పక చూడాలని ఫ్యాన్స్‌కు సజెస్ట్ చేశాడు. ఇక యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి కూడా సలార్ చూసి తన అభిప్రాయాన్ని ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పంచుకున్నాడు. సలార్ సినిమా థియేటర్ల దగ్గర ఎంతో జోష్ నింపిందని తెలిపాడు. చాలా రోజుల నుంచి అందరూ ప్రభాస్ అన్నను ఇలా చూడాలనే వెయిట్ చేస్తున్నారని అన్నాడు. చెప్పాను కదా బాక్సాఫీస్ బద్దలయిపోద్ది అని అంటూనే.. ప్రభాస్‌కు, సలార్ టీమ్‌కు కంగ్రాట్స్ చెప్పాడు.

ధనుష్ కెప్టెన్ మిల్లర్ ఫస్ట్‌లుక్ రిలీజ్


DHANUSH
CAPTAIN MILLER
IN THEATRES 2023

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న మూవీ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న కెప్టెన్ మిల్లర్ నుంచి లాంఛ్ ఫస్ట్ సింగిల్ కిల్లర్ లో ధనుష్ కెప్టెన్ మిల్లర్‌గా ఎర్రటి స్కార్ఫ్ కట్టుకొనిచేతిలో తుపాకీతో అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తూ ఔరా అనిపిస్తున్నాడు. థియేటర్లలో ప్రభాస్ మేనియా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇక నెక్స్ ఫీవర్ ధనుష్‌దేనంటూ నెట్టింట కెప్టెన్ మిల్లర్ హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. యాక్టింగ్ మాన్‌స్టర్ ధనుష్.. కెప్టెన్ మిల్లర్ ఆన్ ది వే అంటూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు నెటిజన్లు, మూవీ లవర్స్. ధనుష్ కామ్రేడ్ అవతార్‌లో కనిపిస్తూ.. సమరానికి అందరినీ మేల్కొలుపుతున్నట్టుగా ఉన్న కెప్టెన్ మిల్లర్ లుక్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్‌ఆర్‌ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో వస్తోన్న ఈ మూవీలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ (మరో కీ రోల్‌లో నటిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది. పొంగళ్ కానుకగా జనవరి 2024లో రిలీజ్ కానుంది.

సలార్ ఓటిటికి అప్పడే బిజినెస్

– 200కోట్లకు సొంతం చేసుకున్న నెట్‌ప్లిక్స్

IN CINEMAS NOW
PRABHAS IN AND AS
SALAAR
PART 1 – CEASEFIRE
VIJAY KIRAGANDUR
PRASHANTH NEEL

'సలార్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు హిందీ, కన్నడ, మలయాళ, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేశారు. నెట్‌ప్లిక్స్ ఓటీటీలో ఆ ఐదు భాషల్లోనూ సినిమా స్ట్రీమింగ్ కానుంది. 'సలార్' థియేటర్లలో విడుదల అయ్యే వరకు ఓటీటీ పార్ట్నర్ ఎవరు అనేది రివీల్ చేయలేదు. సిల్వర్ స్క్రీన్ మీద తమ డిజిటల్ పార్ట్నర్ నెట్‌ప్లిక్స్ అని అనౌన్స్ చేశారు. సుమారు 200 కోట్లకు అటు ఇటుగా డీల్ జరిగిందని టాక్. ఈ సినిమా డిజిటల్ రైట్స్ విషయంలో సరికొత్త రికార్డు క్రియేట్ చేసిందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. థియేటర్లలో విడుదలైన ఎన్ని వారాలకు ఈ సినిమా ఓటీటీలో వస్తుందనేది కొన్ని రోజులు ఆగితే తెలుస్తుంది.


JIO STUDIOS
RED CHILLIES ENTERTAINMENT
RAJKUMAR HIRANI FILMS
IN CINEMAS WORLDWIDE
TODAY
A RAJKUMAR HIRANI FILM
DUNKI
RHF

జియోకు దక్కిన డంకీ ఓటిటి హక్కులు

షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'డంకీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. దీంతో ఈ సినిమాను చూసేందుకు ఆడియెన్స్ ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ సినిమాకు ఓటీటీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ దిగ్గజం జియో సినిమాస్ రూ.155 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసినట్లు సమాచారం.

దీంతో రికార్డు ధరకు డంకీ ఓటీటీ రైట్స్ పోవడంతో షారుక్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామంలో నలుగురు స్నేహితులు ఇంగ్లండ్ వెళ్ళాలి అనుకుంటారు. అయితే వారు వెళ్లడానికి డబ్బు కానీ, వీసాలకి తగినంత చదువు కానీ ఉండదు. ఈ క్రమంలోనే ఆ ఊరికి వచ్చిన హార్డీ సింగ్ (షారుక్ ఖాన్) వారి పరిస్థితిని అర్థం చేసుకుని ఇంగ్లండ్ తీసుకెళుతానని చెబుతాడు. దీనికోసం హార్డీ ప్రణాళికలు చేస్తాడు. అయితే ఈ ఐదుగురిలో ఒకరికి మాత్రమే వీసా వస్తుంది. మిగిలినవారికి దారులు మూసుకుపోతాయి. ఈ క్రమంలోనే వారు ఇంగ్లండ్ వెళ్లడానికి అక్రమ మార్గం ఎంచుకుంటారు. దొంగతనంగా డంకీ ట్రావెల్ ద్వారా లండన్?కు వెళ్లాలి అనుకుంటారు. మరి వారి ప్రయత్నం ఎంతవరకు సక్సెస్ అయ్యింది? ఈ ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులు ఏంటి? అసలు వాళ్ళు లండన్ కి ఎందుకు వెళ్ళాలి అనుకుంటున్నారు? అనేది అసలు కథ.

అక్రమ నిర్మాణాలకు
కేరాఫ్ అడ్రస్ శేరిలింగంపల్లి

- అక్రమ షెడ్ల నిర్మాణాలపై పట్టింపేది.? - జనావాసాల మధ్య భారీషెడ్ల నిర్మాణాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి - అక్రమ నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధుల అండ
- కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు
- ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని చందానగర్,గచ్చిబౌలి డివిజన్, కొండాపూర్,శిల్పాలేఔట్, శేరిలింగంపల్లి, తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు, జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం స్థానిక ప్రజాప్రతినిధుల అండతో అక్రమ నిర్మాణదారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.అక్రమంగా షెడ్లు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు మాత్రం కనప డటం లేదు. ఎటువంటి అనుమతులు

లేకుండా పక్క కమర్షియల్ గా నిర్మిస్తున్న షెడ్ల పైన కన్నెర్ర చేయాల్సిన అధికారులే నిర్మన్నదారుల పంచన నిలుస్తున్నారు.కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు.ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు.ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు.చర్యలు ఏవి అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం,ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలు చేయిస్తారు. ఇది శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం.సాధారణంగా భవన నిర్మాణానికి జీ ప్లస్ టూ అనుమతులు లేదా జీ ప్లస్ ఫైవ్ అనుమతులు జారీ చేస్తారు. జనావాసాల మధ్య భారీ షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చేయరు. కానీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో భారీ ఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది.అక్రమ నిర్మాణమని నోటీసులు ఇచ్చినప్పటికీ యదేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నాయి.శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయానికి కూతవేటున దూరంలోనే భారీ ఎత్తున పెద్ద షెడ్డు నిర్మాణం. ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి మమా అనిపిస్తారు.అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి సదరు నిర్మాణాలకు ముందస్తుగా టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇస్తారు.నోటీసు సమయం పూర్తయినప్పటికీ సరైన రీతిలో నిర్మాణదారుడి నుంచి స్పందన రాకపోతే ఆ నిర్మాణాన్ని కూల్చేయాల్సిందిగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తారు.కానీ ఇక్కడ అక్రమ నిర్మాణాల విషయంలో తమ తప్పు ఏమీ లేదు అనిపించుకునే విధంగా మాత్రమే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు పని కానిస్తున్నారు. కానీ సదరు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేయడం గాని లేదా కూల్చివేసే దిశగా గాని అడుగులు వేయడం లేదు. అక్రమ నిర్మాణాలపై ఏమి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నిస్తే వారి నుంచి వచ్చే మొదటి సమాధానం చూస్తాం, పరిశీలిస్తామని, నోటీసులు ఇచ్చామని టాస్క్ ఫోర్స్ అధికారులకు సిఫార్సు చేశాం అని మాత్రమే తప్ప మరో విషయం ఉండదు. ఇకనైనా అక్రమ నిర్మాణాలపై వెంటనే స్పందిం చి చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు వాపోతు న్నారు.

రికమండేషన్ లెటర్స్ పట్టుకొస్తే చర్యలే

పోలీస్ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్వీట్ వార్నింగ్

- టాలెంట్ తో పోస్టింగులు తీసుకోవాలి రికమండేషన్ లతో కాదు
- పోలీసు శాఖలో ప్రక్షాళనకు చర్యలు ప్రారంభించిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) పోలీసు శాఖలో కొంత మంది ఇన్స్పెక్టర్లు తమ పోస్టింగుల విషయంలో ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలపై సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రియాక్ట్ అయ్యారు.పోస్టింగ్‌ల కోసం సిఫార్సు లేఖలతో వస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన హైదరాబాద్ పోలీస్ ఇన్ స్పెక్టర్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. సిఫార్సు లేఖలు పట్టుకొచ్చే వారి పేర్లు ఏసీఆర్‌లో నమోదు చేస్తామని, ఒకసారి ఏసీఆర్‌లో పేరు నమోదు చేస్తే ప్రమోషన్లు ఉండవని హెచ్చరించారు. పోస్టింగుల విషయంలో రాజకీయాలు లేకుండా చూస్తామన్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తొలగ్గే ప్రసక్తే లేదన్న సీపీ. టాలెంట్ ఉన్న సమర్థవంతమైన అధికారులను మాత్రమే విధుల్లో ఉంచుతామని స్పష్టం చేశారు. సిఫార్సు లేఖలు తెచ్చి సిబ్బంది పోస్టింగ్‌లు అడిగితే ఎవరికీ ఇవ్వబోమన్నారు.

సీపీ వ్యాఖ్యలతో డిపార్ట్మెంట్లో చర్చ..

ప్రమోషన్లు, పోస్టింగుల విషయంలో రాజకీయ జోక్యం పెరిగిపోతుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కోరుకున్న స్థానాల్లో పోస్టింగ్ వచ్చేలా అధికారులు మంత్రులు, ఎమ్మెల్యేల వద్ద క్యూ కడుతున్నారని, సిఫార్సు చేసేందుకు అవసరమైతే ఎంతో కొంత ముట్టజెప్పుకునేందుకు బేరసారాలు జరుపుతున్నట్లు గతంలో ప్రచారం జరిగింది. ఈ క్రమంలో పొలిటికల్ లీడర్ల నుంచి పైరవీలు ప్రమోషన్లు, బదిలీలలో పోలీస్ బాస్‌లకు తలనొప్పి వ్యవహారంగా మారుతున్నదన్న టాక్ వినిపిస్తోంది. ఒకరి సిఫార్సు లేఖకు స్పందించి పోస్టింగ్ ఇస్తే అదే పోస్టింగ్ కోసం సిఫార్సు చేసిన మరొక ప్రజాప్రతినిధికి ఎక్కడ కోపం వస్తుందోనన్న ఆందోళన ఉన్నతాధికారులలో వ్యక్తం అవుతున్నది. దీంతో అసలైన సమర్థులను అవసరం ఉన్నచోటకు బదిలీ చేయలేకపోతున్నారనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో ఇకపై ఇలాంటి పైరవీలు చెల్లవంటూ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి. ఇటీవలే సీపీగా బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. పైరవీకారులను సహించేది లేదని వార్నింగ్ ఇవ్వడం డిపార్ట్ మెంట్‌లోనూ చర్చనీయాశంగా మారింది.

గతి 10 సంవత్సరాలుగా డిపార్ట్మెంట్ లో రాజకీయ నాయకులదే హవా నడిచేది, ఏ అధికారి ఎక్కడికి మారాలన్నా సిఫారసు లేఖ కంపల్సరిగా చేసి డిపార్ట్మెంటును రాజకీయ నాయకులు భ్రస్టు పట్టించారన్న ఆరోపణల నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసు శాఖలో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది.

దేశంలో అరాచక పాలన

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి
- దేశాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో డిప్యూటీ సీఎం భట్టి

ve Democracy Day
#savedemocracy
Mega Protest to oppo
spension of
141 opposition MPs in
ocratic way

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఇండియా కూటమి శుక్రవారం ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియంతృత్వ పోకడలతో మోదీ పాలన కొనసాగుతోందని అన్నారు.దేశంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దేశంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేదని.. ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పార్లమెంటు భవనంలో దాడిపై వివరణ ఇవ్వాలని అడిగిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పార్లమెంటును రక్షించలేని బీజేపీ.. దేశ రక్షణను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. అనేక మంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం దేశంలో అరాచక పాలన సాగుతోందని భట్టి మండిపడ్డారు. పార్లమెంటు ఘటనపై హోంమంత్రి నుంచి ఎలాంటి సమాధానం రావడంలేదని దుయ్యబట్టారు. ఈ ధర్నాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాజకీయ ప్రముఖులు, తదితరలు పాల్గొన్నారు.

24న కలెక్టర్లతో
సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం

- భూ రికార్డులతో ముడిపడిన సమస్యలపై చర్చించే అవకాశం
- కౌలు రైతుల గుర్తింపుపై సమగ్ర చర్చ!
- కొత్త రేషన్ కార్డులజారీ, మహాలక్ష్మిపైనా సమీక్ష!!

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 24న కీలక సమావేశం నిర్వహించనున్నారు. భూ రికార్డులతో ముడిపడిన సమస్యలు, కౌలు రైతుల గుర్తింపు, కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి తదితర పథకాల అమలు ఇతర అంశాలపై కలెక్టర్లతో సీఎం చర్చించే అవకాశముంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారమే సీఎం సమీక్ష నిర్వహించాల్సి ఉన్నప్పటికీ శాసనసభ సమావేశాల వల్ల వాయిదా పడింది. అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై తగిన సమాచారం సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రాలు, పట్టణాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అధికారులు ప్రజా వాణిని ఏయే వారాల్లో నిర్వహించాలనే దానిపై కలెక్టర్ల సదస్సులో నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యంగా గృహలక్ష్మి పథకాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఉండి ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో రూ.5లక్షల ఆర్థికసాయం చేసే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇళ్ల స్థలాల గుర్తింపు, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల పంపిణీ కోసం మార్గదర్శకాల ఖరారుపై నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం.

ఆత్మసాక్షిగా ఓట్లేసి టీబీజీకేఎస్‌ను గెలిపించండి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ మేరకు కవితశుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సంస్థ కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేసిన పనులను చూసి కార్మికులు ఆత్మసాక్షిగా ఆలోచించి ఓటేసి టీబీజీకేఎస్ సంఘాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

సింగరేణి సంస్థ ఎదుగుదలకు, సంస్థను లాభాల బాట పట్టించేందుకు, కార్మికుల సంక్షేమానికి నాడు కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను కేసీఆర్ కాపాడారని, టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను సాధించిందని పునరుద్ఘాటించారు. కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని వివరించారు. డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలన్న ఉదారమైన నిర్ణయాన్ని కేసీఆర్ తీసుకున్నారని ప్రస్తావించారు.కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిననాటికి లాభాల్లో కార్మికులకు వాటా కేవలం18 శాతంగా ఉండేదని, దాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 32 శాతానికి పెంచారని చెప్పారు.తద్వారా కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలియజేశారు. అంతేకాకుండా, కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ దవాఖానల్లో ఉచితం వైద్య సౌకర్యం కల్పించారని, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ.10 లక్షల మేర రుణం వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయడం వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని కవిత వివరించారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు. సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఒక్క సమ్మె కూడా చేయనవసరం లేకుండా అన్ని పనులను, డిమాండ్లను సాధించుకున్నామని కవిత గారు పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588